ఈనాటి

# తెలుగోడు

PRGI-NO-APTEL/25/A2739

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 111 | మంగళవారం 20 జనవరి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



Ph:8368102842

నాశా క్లినిక్

డా.భానుప్రకాష్ MBBS

సంప్రదించు వేళలు: ఉ.7.30 నుండి 8.30 వరకు

సా.4 గం.నుండి రాత్రి.8.30 వరకు

డా.నిహారిక BHMS

సంప్రదించు వేళలు:

ఉ.9 గం. నుండి సా.5 గం. వరకు

Ph:9704461510

మా మెడికల్స్

ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు


ఏడాదిన్నరలో రూ.23.5

## లక్షల కోట్ల పెట్టుబడులు

ఏపీ ఐటిశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి



**అమరావతి (తెలుగోడు), జనవరి 19 :**

తెలుగువారు అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా ఉండాలని ఏపీ ఐటిశాఖ మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు. స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్న ఆయన జ్యూరిక్‌లో తెలుగు డయాస్పోరాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ సముద్రాలు దాటి వచ్చినా మన సంప్రదాయాలు కొనసాగిస్తున్నారని అభినందిం చారు. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం కూటమి ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాదిన్నరలో (మిగతా 2లో)

నోబెల్ శాంతి బహుమతిపై మరోమారు

## ట్రంప్ అసహనం

ఇక తాను శాంతియుతంగా ఉండాల్సిన అవసరం లేదని వ్యాఖ్య



**వాషింగ్టన్ (తెలుగోడు), జనవరి 19 :**

తాను ఇప్పటివరకు ఎనిమిది యుద్ధాలను ఆపానని, అయినా తనకు నోబెల్ బహుమతి ఇవ్వలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌కు ట్రంప్ ఓ లేఖ రాశారు. ఇకపై శాంతి గురించి మాత్రమే ఆలోచించాల్సిన అవసరం తనకు లేదని నిర్ణయించుకున్నానని ట్రంప్ ఆ లేఖలో పేర్కొన్నారు. నార్వే ప్రధానికి ట్రంప్ రాసిన లేఖ లీక్ కావడం చర్చనీయాంశంగా మారింది. శాంతి ఎల్లప్పుడూ అత్యంత ముఖ్యమైనది అయినప్పటికీ, (మిగతా 2లో)



# నా అదృష్టం

- జ్యూరిచ్‌లో సిఎం చంద్రబాబుకు ఘన స్వాగతం..
- దావోస్ వేదికగా జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొననున్న సిఎం..
- 'సంభాషణ స్ఫూర్తి' అనే థీమ్‌తో జరగనున్న సమావేశం..
- ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాధినిత్యం వహించడం అదృష్టమన్న సిఎం..

**దావోస్ (తెలుగోడు), జనవరి 19 :**

స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బయలుదేరి వెళ్లారు. జ్యూరిచ్‌లో చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు బృందానికి యూరప్‌లోని 20కిపైగా దేశాల నుంచి ఎన్నారైలు, టీడీపీ కార్యకర్తలు భారీగా తరలి వచ్చి స్వాగతం పలికారు. అలాగే స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్ ఘనస్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబుతో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆయనతో సమావేశం కావడం తనకు ఆనందంగా ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందుకు సంబంధించిన ఫొటోలను సీఎం చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ మిగతా 2లో



# దావోస్‌లో పెట్టుబడుల వేట

**దావోస్ (తెలుగోడు), జనవరి 19 :**

దావోస్ పర్యటనకు బయలుదేరి వెళ్లిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సోమవారం స్విట్లర్లాండ్ లోని జురిక్ చేరుకున్నారు. స్విట్లర్లాండ్ లో పారిశ్రామిక వేత్తలు, అక్కడి భారత రాయబారి, ఇతర కీలక వ్యక్తుల్ని కలిసి పెట్టుబడుల వేట మొదలుపెట్టేశారు. ఏపీలో ఏయే పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయో వివరించడంతో పాటు , స్విట్లర్లాండ్ పారిశ్రామిక వేత్తల ఆలోచనలు ఎలా ఉన్నాయి అనే అంశాల్ని తెలుసుకునేందుకు వారు ప్రయత్నిస్తున్నారు. స్విట్జర్లాండ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో భారత రాయబారి మృదుల్ కుమార్, భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొన్నారు. స్విట్జర్లాండ్ దేశంలోని ప్రముఖ కంపెనీల వివరాలు, పెట్టుబడుల సాధనకు ఉన్న అవకాశాలపై ఆయనతో వీరిద్దరూ చర్చించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేలా స్విట్జర్లాండ్ కంపెనీలతో సంప్రదింపులు జరిపేందుకు సహకరించాలని భారత రాయబారి మృదుల్ కుమార్ ను చంద్రబాబు కోరారు. ఫార్మా, వైద్య పరికరాలు, మిషనరీ తయారీ, హార్డ్‌వేర్-ఎలక్ట్రానిక్స్, రైల్ కంపోనెంట్స్, టెక్నికల్ టెక్స్ టైల్స్, ఆర్ అండ్ డీ కేంద్రాలు వంటి రంగాల్లో తమకు (మిగతా 2లో)



రాష్ట్రంలో దళిత

# వ్యతిరేక ప్రభుత్వం

- జగన్‌కు ఓటేసినందుకు దళితులపై దాడులు..
- రాష్ట్రంలో పనిచేయని అంబేద్కర్ రాజ్యాంగం..
- దళితులంతా పోరాటానికి సిద్ధం కావాలి.. జూపూడి..



**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 19 :**

రాష్ట్రంలో దళితులకు రక్షణ లేదంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల్లో వైఎస్ జగన్ ఓటు వేశారనే కారణంతో దళితులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పని చేయడం లేదని కూటమి నేతలపై ఘాటు విమర్శలు చేశారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ రావు తాడేపల్లిలో (మిగతా 2లో)

పిపిపి విధానంతో పెరగనున్న

# వైద్యసేవల ఖరీదు

- కూటమి ప్రభుత్వ తీరుపై సర్వత్రా ఆందోళన..
- పీపీపీ విధానం అమలైతే ప్రజారోగ్యం గాలికే...
- కేంద్రం ఒత్తిడితో టిడిపి అడుగులు వేస్తోందంటున్న లెఫ్ట్ పార్టీలు..



**అమరావతి (తెలుగోడు), జనవరి 19 :**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణెళి పేదలకు పెద్ద దెబ్బని ఓవైపు లెఫ్ట పార్టీలు, మరోవైపు వైకాపాలు గగ్గోలు పెడుతుండగా వాటిని అధికార కూటమి తిరస్కరిస్తోంది. దీనిప ఐ పరస్పర విమర్శలతో ప్రజలను ఏమారుస్తున్నారు తప్ప అసలు విషయం బోధపడడం లేదు. పిపిసి విధానంలో ముఖ్యమైన సేవలన్నీ ప్రైవేటుపరం అయితే ప్రజల ఆరోగ్యం గాలికి వదిలేసినట్లు అవుతుందన్నది ప్రధాన ఆరోపణ. అలాంటిదేమీ లేదని కూటమి చెబుతోంది. ప్రభుత్వ అజమాయిషీలో ఆస్పత్రులు ఉన్నా,సర్కారీ సేవలు అందు బాటులో ఉన్నప్పుడే కార్పొరేట్ల దోపిడీకి రోగులు ఆస్తులు అమ్ముకుంటున్నారు. ఆరోగ్యశ్రీ వంటివి ఉన్నా లేనట్లే. కరోనాలో వైద్యం కార్పొరేటీకరణ వలన ప్రజలు (మిగతా 2లో)

# మిథున్‌కి ఈడి నోటీసులు

- లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం ..
- 23న వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం..
- హవాలా రూపంలో భారీఎత్తున అక్రమాలు అని అనుమానం..



**అమరావతి (తెలుగోడు), జనవరి 19 :**

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి జారీ చేసిన నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. ఈ లిక్కర్ స్కామ్‌లో ఆయన కీలక పాత్ర పోషించారని ఈడీ అనుమానిస్తోంది. అలాగే ఈ వ్యవహారంలో హవాలా, మనీ ల్యాండరింగ్ రూపంలో భారీఎత్తున అక్రమాలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ ఎంపీకి నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డి అరెస్టయ్యారు. అనంతరం ఆయన్ని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై విడుదలైన విషయం విదితమే. మరోవైపు వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సైతం రెండ్రోజుల క్రితం ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 22వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. వైసీపీ పభుత్వ హయాంలో లిక్కర్ స్కామ్‌పై (మిగతా 2లో)

ప్రపంచంలో

# మానవ వనరుల కొరత

- అందుకు భారత్ వద్ద సమాధానం ఉంది..
- మానవ వనరుల కొరత తీర్చేందుకు భారత్‌లో యువత సిద్ధంగా ఉంది..
- భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో చంద్రబాబు..



**దావోస్ (తెలుగోడు), జనవరి 19 :**

ప్రపంచంలోని అనేక దేశాల్లో మానవ వనరుల కొరత ఉందని, ఆ కొరతకు భారత్‌లో సమాధానం లభిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. స్విట్జర్లాండ్‌లో అక్కడి భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం భేటీ అయ్యారు. ఏపీ పాలసీల గురించి వివరించి.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా సహకరించాలని మృదుల్‌కుమార్‌ను కోరారు. మానవ వనరుల కొరత తీర్చేందుకు భారత్‌లో యువత సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. స్విట్జర్లాండ్‌లోని కంపెనీల వివరాలు, పెట్టుబడుల సాధన అవకాశాలపై చర్చించారు. స్విట్జర్లాండ్ ఫార్మా కంపెనీలు, వర్సిటీలు ఏపీకి సహకరించాలని లోకేశ్ కోరారు. (మిగతా 2లో)

పెద్దబాబూ.. చిన్నబాబూ.!

# ఆర్డీటి సంగతేంటీ..?

- మిన్నకుండి పోయిన అనంత రాజకీయ నేతలు
- ఇంకెన్నాళ్లో ఈ నిరీక్షణ అంటున్న అనంత ప్రజలు



**అనంతపురము (తెలుగోడు), జనవరి19 :**

ఆర్డీటి ఎఫ్‌సీ ఆర్ఏ పునరుద్ధరణ మా బాధ్యత అని ఏడాదినుంచి స్వయానా పెద్దబాబు సిఎం చంద్రబాబునాయుడు, చిన్నబాబు మంంత్రి నారాలోకేష్‌లు హామీలిచ్చారు. ఇంతవరకు దాని ఊసే లేకపోవడంతో జిల్లా పేదప్రజలు ఆర్డీటి సంగతేంటి బాబూ అని ప్రశ్నిస్తున్నారు. ఆర్డీటి... అనంత పేదప్రజల గుండెచప్పుడు.. విదేశాలనుంచి నిధులు తెచ్చి పేదల అభివృద్ధికి కృషి చేసిన సంస్థకు ఎన్ని కష్టాలో.. కేంద్రప్రభుత్వం మోకాలడ్డు వేయడంతో నిధుల లేమితో కుల, మతాలకు అతీతంగా పేద ప్రజల అవసరాలను తీర్చి వారికి తోడ్పాటునందించేందుకు ఆర్డీటి సంస్థ పూర్తి స్థాయిలో సరైన నిర్ణయాలు తీసుకోలేక సతమతమవుతున్న సంగతి విదితమే. ప్రతి పనీ ఆర్థికంగా ముడిపడి వుండటమే అందుకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆర్డీటి సంస్థకు విదేశాల నుంచి వచ్చే నిధుల వివరాలు, ఖర్చు చేసే వివరాలుకూడా ప్రభుత్వాలకు తెలిసు. అయినా ఆర్డీటి ఏం పొరపాటు చేసిందనీ కేంద్ర ప్రభుత్వం నిధులు రాకుండా నిలిపివేసిందన్నది ప్రతి సామాన్యుడి మదిలో మెదిలో ప్రశ్న. ఆర్థికంగా, ఆస్తిపరంగా బలంగా లేని వ్యక్తులకు రాజకీయంగా ఓ ఎమ్మెల్యేగానో, ఓ ఎంపీగానో అవకాశం వచ్చి వందలు, వేల కోట్లకు పడగలెత్తుతున్న నాయకుల దోపిడీ గురించి పట్టించుకోరు గానీ పేద ప్రజలకు సాయం చేస్తున్న ఆర్డీటీకి ఇన్ని కష్టాలు పెడుతారా, ఇదెక్కడి న్యాయం అంటూ అనంత పేదలు ప్రభుత్వాలపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్సీ, ఎస్టీలు, ఇతర కమ్యూనిటీలకు చెందిన పేదలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడంలో ఆర్డీటి పాత్ర అనిర్వచనీయమైనది. ఏ ప్రభుత్వాలు కూడా అందివ్వని సహకారం, ఆర్థికపరమైన చేదోడు పేదలకు ఆర్డీటి ఇచ్చి అండగా నిలబడిన విషయం పాలకులకు తెలియందేమీ కాదు. ఈపని మావల్ల కావడంలేదు, ఫలానపని చేసిపెట్టండి ప్లీజ్.. అని స్వయంగా పాలకులే అనేక సార్లు ఆర్డీటి సంస్థను (మిగతా 2లో)

మరోసారి వార్తల్లోకి

# సత్యం కంప్యూటర్స్ స్కాం

- జన్వాడ భూములపై నాంపల్లి ప్రత్యేక కోర్టు విచారణ
- సత్యం రాజుతో పాటు 213 మందికి న్యాయస్థానం నోటీసులు




**హైదరాబాద్ (తెలుగోడు), జనవరి 19 :**

భారతదేశ ఆర్థిక చరిత్రలోనే అతిపెద్ద కార్పొరేట్ మోసాల్లో ఒకటిగా పేరుగాంచిన సత్యం కంప్యూటర్స్ స్కామ్ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ స్కామ్‌కు సంబంధించిన జన్వాడ భూముల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న విలువైన (మిగతా 2లో)

# నైతిక విలువలు నేర్పిన మహాకవి

ప్రజాకవి యోగివేమనకు నివాళులర్పించిన ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులు, ప్రముఖులు




**కదిరి (తెలుగోడు), జనవరి 19 :**

విశ్వకవి, ప్రజాకవి యోగి వేమన తన పద్యాల ద్వారా సత్యం, సమానత్వం, మానవత్వం వంటి విలువలను సమాజానికి అందించారు. కుల, మత భేదాలకు అతీతంగా సామాజిక సామరస్యాన్ని నెలకొల్పడమే వేమన బోధనల ప్రధాన లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు సవితమ్మ తెలిపారు.కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలో సోమవారం కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అత్యంత వేడుకగా, పండుగ వాతావరణంలో కన్నుల పండువగా విశ్వకవి, ప్రజాకవి యోగివేమన రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు 2026 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాగొల్లపల్లి నుంచి కటారుపల్లి యోగివేమన స్మారక కేంద్రం వరకు సాంప్రదాయ చెక్కభజన బృంద కళాకారులు, డప్పు వాయిద్యాలు, "యోగివేమన పద్యాల" ప్లకార్డులతో వందలాది విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ వేడుకలలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎంపీ బీకే పార్థసారథి, శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, (మిగతా 2లో)

తెలుగోడు

# ఆర్డీటి సంగతేంటీ..?



(మొదటి పేజి (తరువాయి)

అభ్యర్థించిన సందర్భాలు చాలానే వున్నాయి. అలాంటి పాలకులు తూతూమంత్రంగా ఆర్డీటి కోసం ఏదో తామూ శ్రమిస్తున్నామన్న నాటకాలు వేస్తున్నారన్న అనుమానాలూ లేకపోలేదు. ఒక వేళ ఆర్డీటి సంస్థకు నిధులు రాకుండా నిలిపివేయాల్సి వస్తే పరిస్థితి ఏమిటనేది గమనించాల్సిన అవసరం వుంది. ఆర్డీటి సంస్థ అంటే అది పేదప్రజల కల్పతరువు. ఆర్డీటి నిర్వహిస్తున్న వైద్య సేవలు నిలిపి వేస్తే పేద, మధ్య తరగతి వర్గీయుల పరిస్థితేంటీ..? పిల్లలకు పై చదువులకు సహకారాన్ని అందజేస్తున్న ఆర్డీటి నిలిచిపోతే పేద, మధ్య తరగతి వర్గీయులైన విద్యలో బాగా రాణించే వారి చదువుల బాధ్యత ఎవరు తీసుకుంటారు..? వేలమంది మూగ, చెవిటి, దివ్యాంగులు, మానసిక దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తు అంధకారమేనా..? ఇవన్నీ పాలకులు ఎందుకు ఆలోచించడంలేదో అర్థం కాని పరిస్థితి. ఆర్డీటి వల్ల ఎటువంటి నష్టం జరగకపోగా వేలు, లక్షల సంఖ్యలో ప్రజలకు మేలు జరుగుతోందని అందరికీ తెలిసిందే కదా..? ఈనేపథ్యంలో స్థానిక పాలకులు కూడా ప్రజలు రోడ్లపైకి వచ్చినప్పుడు మాత్రమే తాము తెరపైకి వచ్చి ఏదో చేస్తున్నామన్న హంగామాను సృష్టించి మభ్యపెట్టే కార్యక్రమాలకు పూనుకోకుండా ఎందుకు పట్టుబట్టి ఆర్డీటికి పూర్వ వైభవం తీసుకు వచ్చే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేయడం లేదన్నది ప్రశ్నార్థకం. మేము కోట్లకు పడగలెత్తాం.. మాకు చీమ కరిచినా లక్షలు వెచ్చించి కార్పొరేట్ వైద్య సేవలు తీసుకుంటాం..పేదలు ఏం అయిపోతే మాకేంటనే నిర్లక్ష్యమా..? మేము వందల కోట్లకు పడగలెత్తాం.. మాపిల్లల్ని ఎన్ని లక్షలు వెచ్చించి అయినా చదివించుకుంటాం.. పేదల పిల్లలు కూలీ నాలీ చేసుకోనీలే.. అనే పెత్తందారీ ఆలోచనా..? అందుకే ఏదో తమకు సమయం వున్నప్పుడు మాత్రం ఆర్డీటీ సమస్యను మేము తీర్చేశాం.. తీర్చేస్తాం.. మాదీ బాధ్యత అంటూ తమ నాయకుల వద్ద ఫోటోఫోజులిచ్చి పేద ప్రజలను మభ్య పెట్టే కార్యక్రమాలు చేస్తున్నారా..? నిజంగా వారికి చిత్తశుద్ధే వుంటే రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి చేయరూ..? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు ఉమ్మడి అనంత పాలకులు, ఇతర రాజకీయ నాయకుల వ్యవహార శైలిపై పేద ప్రజల్లో ఉత్పన్నమవుతుండటం గమనార్హం. ఏదేమైనా ఆర్డీటీకి పునర్వైభవం తీసుకొస్తామని మాటిచ్చిన రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ అనుకుంటే ఆర్డీటి సంస్థ సమస్య పరిష్కారం కావడం గంటల్లో పనే అయినప్పటికీ ఆర్డీటి ఎఫ్‌సీ ఆర్ ఏ పునరుద్ధరణపై అనేక అనుమానాలు వెంటాడుతున్నాయి,

# నైతిక విలువలు నేర్పిన మహా కవి



(మొదటి పేజి (తరువాయి)

డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథులందరూ యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త అని కొనియాడారు. విశ్వదాభిరామ వినురవేమ అంటూ వేమన రాసిన పద్యాలు తెలుగునాట ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. సామాన్యులకు అర్థమయ్యేలా తెలుగు వాడుక భాషలో పద్యాలు బోధిస్తూ, సామాజిక చైతన్యానికి వేమన ఎంతో కృషి చేశారన్నారు. కుటుంబ వ్యవస్థలోని లోటు పాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు ఇలా ఒకటేమిటి కనిపించిన ప్రతి సమాజంలోని రుగ్మతులపైనా వేమన కలం ఝుళిపించారన్నారు. వేమన కనుమూసిన కటారుపల్లి గ్రామంలోనే ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం ఆనందకర విషయమన్నారు. వేమన సందేశాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... ప్రజాకవి యోగివేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యోగివేమన జయంతోత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించిదన్నారు. తెలుగు భాషకు వన్నెతెచ్చిన కవిత్రయం లాంటి ఎందరో కవులు ఉన్నారు. అయితే సామాన్య పౌరులకు, పామరులకు కూడా సులువుగా అర్థమయ్యేలా తెలుగు భాషకు పద్యానికి వన్నెతెచ్చిన మహనీయుడు యోగివేమన". వర్షంలో తడవని మనిషి ఉండడు... వేపన పద్యం తెలియని తెలుగు వారు ఉండరు అని నానుడి." చిన్నచిన్న పదాలతో నిగూఢమైన భావం ఉండేలా వేమన పద్యాలు ఉంటాయి. వేమన ప్రజల విముక్తి కోసం పద్యాలు రాశాడు. సమాజంలోని మూఢనమ్మకాలు, అహంకారం, అసమానతలను ప్రశ్నిస్తూ

సూటిగా, ఘాటుగా, నిజాన్ని నిర్భయంగా చెప్పిన యదార్థవాది. సాధనమున పనులు సమకూరు ధరణిలోన అని వేమన చెప్పారు. అయితే కష్టపడి పని చేస్తారో వారికి అన్ని పనులు సమకూరుతాయని ఆనాడే ఆయన కష్టపడే తత్వాన్ని బోధించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి వేమన బోధనలను గుర్తుంచుకొని సమాజంలో ఉన్నతంగా ఎదగాలి. మన సత్యసాయి జిల్లాలో అనేక ఆధ్యాత్మిక, పుణ్యక్షేత్రాలు, పర్యావరణానికి అనుకూలమైన ప్రదేశాలు ఉన్నాయి. వీటన్నిటిని ఒక సర్క్యూట్ గా ఏర్పాటు చేసి పర్యాటక అభివృద్ధికి ప్రణాళిక మేరకు ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. యోగివేమన జీవ సమాధి పొందిన కటారిపల్లి గ్రామంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మరియు ఇతరులు అందరికీ కూడా అభినందనలు తెలియజేస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ... నేటి ఆర్టిఫిషియల్ యుగంలో కూడా 17వ శతాబ్దిలో పాడిన ఒక మహనీయుని స్మరించుకుంటున్నామంటే యోగివేమన ఎంత గొప్ప ప్రజాకవో మనమందరము గుర్తుంచుకోవాలన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి చిన్న చిన్న పదాలతో సమాజ చైతన్యాన్ని కలిగించిన విశ్వ కవి ప్రజా కవి యోగివేమన. ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి తన సాయి శక్తుల కృషి చేస్తామన్నారు. కులాలకు మతాలకు అతీతంగా అందరి పండుగలను రాష్ట్ర పండుగలుగా జరుపుతున్న మన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ ప్రాంతం, నియోజకవర్గానికి మంచి చేయడానికి అలాగే కటారుపల్లె ,గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ తిమ్మమ్మ మర్రిమాను , శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం , పాలపాటిదిన్నె అంజనేయస్వామి ఆలయంను, ప్రశాంతినిలయం , లేపాక్షి ని అనుసంధానం చేసి అన్నింటినీ కలుపుతూ ఇక్కడ ఒక టూరిజం హబ్ ఏర్పాటుకు రూ.6.30 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. యోగి వేమనకు ప్రాచుర్యం కల్పిస్తూ.. ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నిర్మాణాత్మకంగా అడుగులు వేయడం జరుగుతోంది. ముఖ్యమంత్రి గారి పిలుపుమేరకు టెక్నాలజీని వినియోగించుకుని వేమన పద్యానికి ప్రాచుర్యం కల్పిస్తూ పిల్లల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేలా ఏఐ యాప్ ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో కటారపల్లిని యోగివేమన మండలంగా ప్రకటించేలా కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

వేమన సమాధి వద్ద ప్రత్యేక నివాళులు

అంతకుముందు కటారుపల్లిలోని యోగి వేమన సమాధిని మంత్రి సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, కాలవ శ్రీనివాసులతో అనంతపురం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు తదితరులు వేమన సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన నివాళులర్పించారు.

ఏషియన్ బుక్ అఫ్ రికార్డు:-

సోమవారం కటారిపల్లిలో నిర్వహించిన విశ్వ కవి ప్రజా కవి యోగివేమన జయంతోత్సవాలు 2026 పురస్కరించుకొని.. నిర్వహించిన కార్యక్రమంలో ఓకే వేదిక నుంచి ఒకేసారి వేలాది మంది ఒకే ప్రాంతంలో ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో యోగివేమన పద్యాలు ఆలపించి రికార్డు సృష్టించారు. దీన్ని గుర్తిస్తూ ఏషియన్ బుక్ అఫ్ రికార్డులో యోగివేమనకు స్థానం కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించి ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మరియు శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కు అందజేశారు. ఏషియన్ బుక్ అఫ్ రికార్డు సాధించినందుకు ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తపరిచారు.

ఈ వేడుకలలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, డిఆర్డియే పీడీ, పర్యాటక శాఖ ఇంచార్జి అధికారి నరసయ్య, ఆర్డిఓ వివిఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తహసిల్దార్, ఎంపిడిఓ, స్థానిక ప్రజా ప్రతినిధులు, కళాకారులు, సాహితీ అభిమానులు, ప్రజలు అశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరగనున్న వైద్యసేవల ఖరీదు

(మొదటి పేజి (తరువాయి)

ఆరోగ్య సేవలందక పడ్డ దయనీయ దృశ్యాలను చూశాం. కేంద్రం ఆదేశాల మేరకు అన్ని సేవలకు పిపిపి అంటే పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందో ఊహకందదని లెఫ్ట్ నేతలు ఆరోపిస్తున్నారు.

నయా ఉదార విధానాల యుగంలో ప్రపంచంలోని పాలకులు ఉచ్ఛరిస్తున్న తారకమంత్రం పిపిపి అని అన్నారు.. ప్రభుత్వాలు సామాజిక, ప్రజారోగ్యం, సంక్షేమం, మౌలిక వసతులకు నిధులు ఖర్చు చేయలేని పరిస్తితిని తెచ్చిపెడుతున్నాయని వారి ఆప్రధాన ఆరోపణ. వాటన్నింటినీ ప్రైవేట్‌కు అప్పగిస్తాయి. భారీగా పెట్టుబడులు పెట్టిన సంస్థలు తమ లాభాల వేటలో ప్రభుత్వ అండదండలతో ప్రజలను జలగల్లా పీలుస్తాయిన ఆందోళన చెందుతున్నారు. పీలుస్తాయి. పిపిపి విషయంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పుడు ముందుకు వెళుతోంది. రాష్ట్రానికి కొత్తగా మంజూరైన వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు టిడిపి కూటమి ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తున్న సమయంలోనే, ప్రజల అవసరాలకు తగ్గట్టు వైద్య సేవలను విస్తృతం కావించడానికి ప్రభుత్వం వద్ద తగినన్ని ఆర్థిక వనరుల్లేవు. న్యూక్లియర్ మెడిసిన్, సంచార వైద్యం, దంత వైద్యం, రేడియాలజీ సేవలు, కేన్సర్ డే కేర్ సెంటర్ల వంటి వాటికి పిపిపి పద్ధతిని వర్తింపజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిందని అంటున్నారు. న్యూక్లియర్ మెడిసిన్ సేవల కాంట్రాక్టును 5, 10 ఏళ్లకు ఇవ్వాలంది. చెల్లింపులకూ మార్గదర్శనం చేసింది. ఒక్కో స్కాన్ లెక్కన రెవెన్యూ షేరింగ్, లేదంటే నెల నెలా ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలంది. దీంతో ప్రభుత్వం ప్రజలకు కల్పించాల్సిన వైద్య సేవలు ప్రైవేట్ చేతిల్లోకి వెళతాయి. తొలుత కొంత వరకు ప్రభుత్వం చెల్లింపులు చేసి ఆపై చేతులెత్తేస్తుంది. రోగులందరికీ సేవలు అందవు. చివరికి పేదలు ప్రతి సర్వీస్‌కు ఛార్జీలు భరించాలి. ఇది కచ్చితంగా ప్రభుత్వం ప్రజారోగ్య బాధ్యత నుంచి తప్పించుకోవడమే అవుతుందని లెఫ్ట నేతలు వాదిస్తున్నారు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజి ఉండాలని నీతి ఆయోగ్ పేర్కొనగా, ఆ మేరకు ఎ.పి.కి 17 మెడికల్ కాలేజీలు వస్తే, వాటిలో పదింటిని పూర్తిగా సర్కారీ కాకుండా పిపిపిలో నెలకొల్పుతోంది. అందుకు వ్యతిరేకంగా వామపక్షాలు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, యువత, విద్యార్థి, సామాజిక కార్యకర్తల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. పిపిపి వలన వైద్య విద్య మరింత ఖరీదవుతుందని, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం దెబ్బతింటాయని, పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారనే భయాలు అలముకున్నాయి. కళాశాలలకు అనుబంధంగా నడిచే ఆస్పత్రుల్లో వైద్య సేవలకు అధిక మొత్తంలో రోగుల నుంచి ఫీజులు వసూలు చేస్తారన్న ఆందోళనలు నెలకొన్నాయి. ప్రభుత్వమేమో పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదని బుకాయిస్తోంది. కాలేజీలలో సీట్లను వేలం వేసి అమ్ముకునేందుకు అవకాశం ఇస్తున్నప్పుడు ఇది ప్రైవేటు కాకుండా ప్రభుత్వరంగం ఎలా అవుతుందో అర్థంకాదు. కేంద్రం ప్రతిపాదించిన పిపిపి ప్రాజెక్టులలో మనవే 30 శాతమని చెప్పడం రాష్ట్రంలో పాలక, ప్రధాన ప్రతిపక్షం కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను సంపూర్ణంగా బలపరుస్తున్నందున పిపిపి విధానాల అమలుకు రాష్ట్రం ప్రయోగశాలగా మారనుందని వామపక్ష పార్టీల ఆరోపణగా ఉంది.

# సత్యం కంప్యూటర్స్ స్కాం

(మొదటి పేజి (తరువాయి)

భూములు, ముఖ్యంగా జన్వాడ ప్రాంతంలోని ల్యాండ్స్, సత్యం స్కామ్‌లో భాగంగా అక్రమంగా కొనుగోలు చేశారనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. సత్యం కంప్యూటర్స్ ద్వారా దారి మళ్లించిన నిధులను వినియోగించి ఈ భూములు కొనుగోలు చేశారని ఈడీ దర్యాప్తులో తేలింది. సీబీఐ గతంలో చేసిన విచారణలో కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, హైదరాబాద్ చుట్టుపక్కల వందల ఎకరాల భూముల వివరాలు పూర్తిగా బయటపడలేదని ఈడీ అధికారులు తెలిపారు. జన్వాడ ల్యాండ్స్ వ్యవహారం రాజకీయ, వ్యాపార వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఈ భూముల కొనుగోలు పెద్ద సంచలనం సృష్టించింది.సత్యం కంప్యూటర్ స్కామ్‌లో జన్వాడ భూములపై నాంపల్లి ప్రత్యేక కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. జన్వాడ ల్యాండ్ కేసులో సత్యం రాజు, నందిని రాజు, తేజ రాజులతో పాటు 213 మందికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఈడీ అధికారులు కౌంటర్ దాఖలు చేయాలని నాంపల్లి ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ఈ కేసులో తాజాగా.. అభినవ్ అనే వ్యక్తి కీలకంగా మారాడు. జన్వాడ భూముల వ్యవహారంపై తనకు తెలిసిన విషయాలను కోర్టు ముందు వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ అభినవ్ నాంపల్లి ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. తాను ఈ స్కామ్‌లో జరిగిన అసలు విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, సాక్షిగా వాంగ్మూలం ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలని కోరాడు. ఈ నేపథ్యంలో ఈ కేసును మరింత సమగ్రంగా తీసుకెళ్లే అవకాశముందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అభినవ్ వాంగ్మూలం కొత్త ఆధారాలను బయటపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు తెలియని బినామీ లావాదేవీల వివరాలు, రాజకీయ, వ్యాపార సంబంధాల వంటి కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. కోర్టు ఆయనను సాక్షిగా అనుమతిస్తే, కేసు దిశ పూర్తిగా మారే అవకాశం ఉంది. జన్వాడ భూముల కేసును ఈడీ అధికారులు సీరియస్‌గా తీసుకుని విచారణ చేస్తున్నారు. సత్యం రాజు(రామలింగ రాజు), నందిని రాజు, తేజ రాజుతో పాటు మొత్తం 213 మందికి నాంపల్లి ప్రత్యేక కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల ద్వారా అక్రమ ఆస్తుల వివరాలు, భూముల కొనుగోలు విధానం, నిధులు తదితర అంశాలపై వివరణ ఇవ్వాలని ఈడీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సత్యం కంప్యూటర్స్ స్కామ్‌పై గతంలో సీబీఐ విస్తృతంగా విచారణ చేసింది. ఆ విచారణలో నిధుల దారి మళ్లింపు, తదితర అంశాలు బయటపడ్డాయి. అయితే.. అప్పట్లో భూముల కొనుగోలు అంశం పూర్తిస్థాయిలో వెలుగులోకి రాలేదని ఈడీ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ పరిసరాల్లో వందల ఎకరాల భూములు ఈడీ విచారణలో అత్యంత కీలకంగా మారాయి. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీగా భూములు కొనుగోలు చేసినట్లు ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ భూముల విలువ ప్రస్తుతం.. వేల కోట్ల రూపాయలకు చేరినట్లు ఈడీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ అంశంపై 2014లో ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. సత్యం స్కామ్ ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడం, బినామీ పేర్లతో భూములు కొనుగోలు చేయడం షెల్ కంపెనీల ద్వారా లావాదేవీలు నిర్వహించడం వంటి అంశాలపై ఈడీ కేసు నమోదు చేసింది. ఇప్పుడు అదే కేసులో భాగంగా జన్వాడ భూ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది.

# టికెట్ క్యాన్సిల్ చేస్తే ఒక్క రూపాయీ రాదు

## వందే భారత్ రైలులో నాలుగు గంటల ముందు వరకు నో రిటర్న్

న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 20 :

దేశంలో వందేభారత్ స్లీపర్ రైలు ఎట్టకేలకు పట్టాలెక్కింది. ఈ నేపథ్యంలో ఈ రైలు టికెట్లకు సంబంధించి రైల్వే మంత్రిత్వశాఖ కీలక ప్రకటన చేసింది. టికెట్ క్యాన్సిలేషన్ నిబంధనలను కఠినతరం చేసింది. సాధారణ రైళ్లతో పోలిస్తే ఈ రైలు టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు భిన్నంగా ఉంటాయి. సాధారణ రైళ్లలో చివరి 4 గంటల వరకు టికెట్ రద్దు చేసినా పాక్షికంగా టికెట్ డబ్బులు వెనక్కి వస్తాయి. వందేభారత్ స్లీపర్ రైలులో మాత్రం అలా కాదు. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ సమయం ఉంటే టికెట్ రద్దు చేసినా ఒక్క రూపాయి కూడా వెనక్కి ఇవ్వరు. ఈ మేరకు రైల్వే పాసింజర్స్ రూల్స్, 2015ను సవరించారు. 72 గంటల కంటే ముందు రద్దు చేస్తే టికెట్ ధరలో 25శాతం కోత విధిస్తారు. 72 గంటల నుంచి 8 గంటల మధ్య టికెట్ ధరలో 50శాతం కోత ఉంటుంది. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ ఉన్నప్పుడు టికెట్ రద్దు చేస్తే డబ్బులు వాపస్ రావు. సాధారణ రైళ్లలో సాధారణ ఎక్స్‌ప్రెస్ లేదా మెయిల్ రైళ్లలో టికెట్ ధరలు ఫ్లాట్‌గా ఉంటాయి. తరగతిని బట్టి క్యాన్సిలేషన్ ఛార్జీలు వర్తిస్తాయి. 4 గంటల ముందు వరకు టికెట్ రద్దు చేసినా కొంత నగదు వెనక్కి వస్తుంది. వందేభారత్ స్లీపర్ రైలులో టికెట్ కన్ఫామ్ అయినవారికే ప్రయాణానికి



అనుమతిస్తారు. ఆర్ఏసీ కి ఇందులో చోటులేదు. అంటే వెయిటింగ్ లిస్ట్, పాక్షికంగా కన్ఫామ్ అయిన ప్రయాణికులను ఈ రైలులో ప్రయాణానికి అనుమతించరు. అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ నుంచే అంటే 60 రోజుల ముందు నుంచి అన్ని బెర్తులూ అందుబాటులో ఉంటాయి. ఇందులో మహిళలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ కోటా ఉంటుంది. ఇతర కోటాలకు చోటు లేదు. 45 ఏళ్లు పైబడిన మహిళలకు, 60 ఏళ్లు పైబడిన పురుషులకు సీట్ల అందుబాటును బట్టి లోయర్ బెర్తులను సిస్టమ్ ఆటోమేటిక్‌గా కేటాయిస్తుంది. 400 కిలోమీటర్ల కంటే తక్కువగా ఎంత దూరానికి ప్రయాణించినా కనీస టికెట్ ధర రూ.960 చెల్లించాల్సి ఉంటుంది.

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించం

న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 20 :

ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కీ బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయ మన్నారు. భార ˇత్ పోలం డ్ ద్వైపాక్షిక సంబం ధాలపై మాట్లా



డుతూ .. ఇరు దేశాల మధ్య సంబం ధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కీ స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ప్రకటించారు.

# మిథున్‌కి ఈడీ నోటీసులు

(మొదటి పేజి (తరువాయి)

జరిగిన విచారణలో ఇప్పటికే పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ స్కామ్ లో కీలక పాత్ర పోషించిన రాజ్ కసిరెడ్డి ఆస్తులను సైతం ప్రభుత్వానికి అటాచ్ చేశారు. అలాగే ఈ కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వారు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ స్కామ్‌లో తవ్వే కొద్ది కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అంతేకాకుండా.. ఎంపీ మిథున్ రెడ్డి ఈ కేసులో కీలక పాత్ర పోషించారనే ప్రచారం సాగుతోంది. దాంతో విచారణకు హాజరుకావాలంటూ ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఆ ముందు రోజే విచారణకు హాజరు కావాలంటూ విజయసాయిరెడ్డికి ఈడీ నోటీసులు ఇచ్చింది. అయితే వైసీపీతోపాటు రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# అదృష్టంగా భావిస్తున్నా

(మొదటి పేజి (తరువాయి)

జరిగిన విచారణలో ఇప్పటికే పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ స్కామ్ లో కీలక పాత్ర పోషించిన రాజ్ కసిరెడ్డి ఆస్తులను సైతం ప్రభుత్వానికి అటాచ్ చేశారు. అలాగే ఈ కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వారు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ స్కామ్‌లో తవ్వే కొద్ది కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అంతేకాకుండా.. ఎంపీ మిథున్ రెడ్డి ఈ కేసులో కీలక పాత్ర పోషించారనే ప్రచారం సాగుతోంది. దాంతో విచారణకు హాజరుకావాలంటూ ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఆ ముందు రోజే విచారణకు హాజరు కావాలంటూ విజయసాయిరెడ్డికి ఈడీ నోటీసులు ఇచ్చింది. అయితే వైసీపీతోపాటు రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# దావోస్‌లో పెట్టుబడుల వేట

(మొదటి పేజి (తరువాయి)

సహకరించాలని రాయబారిని చంద్రబాబు కోరారు. ఈ మేరకు ఏపీ తెచ్చిన పాలసీలను... పారిశ్రామిక ప్రగతి కోసం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. సీఎం చంద్రబాబు 2025లో చేపట్టిన దావోస్ పర్యటన సక్సెస్ అయిందని, సుమారు రూ. 2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాకారమయ్యాయని మృదుల్ కుమార్ గుర్తుచేశారు. ఎన్నార్టీల భాగస్వామ్యంతో రాష్ట్రాభివృద్ధికి మరింత దోహదం చేసే విధంగా కృషి చేయాలని సీఎం మృదుల్ కుమార్ ను కోరారు. అనంతరం లిచ్టెన్ స్టైన్ అనే దేశంలో జరుగుతున్న ఏఐ ప్రగతికి సంబంధించిన వివరాలను సీఎంకు ఆయన వివరించారు. నేడు ఏ దేశంలోకి వెళ్లినా భారతీయుల విజయాలు గర్వకారణంగా ఉంటున్నాయని, ప్రపంచంలో అనేక దేశాలు మానవ వనరులకొరతతో ఉన్నాయని చంద్రబాబు ఆయనకు తెలిపారు.

# దళిత వ్యతిరేక ప్రభుత్వం

(మొదటి పేజి (తరువాయి)

మాట్లాడుతూ..' కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు, దళితులు జాగ్రత్తగా ఉండాలి. రాష్ట్రంలో దళితులకు రక్షణ లేదు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే ప్రాణాలు తీస్తామని బెదిరిస్తున్నారు. ఏపీలో ఇప్పుడున్న పరిస్థితి అదే. రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాదు.. రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తోంది. వైఎస్ జగన్ పాలనలో ఇలాంటి పరిస్థితి లేదు. ఓటు వేశారా? లేదా? అనే తారతమ్యాలు లేవు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ నేతలు రెచ్చిపోతున్నారు. మందా సాల్మన్ హత్య ప్రభుత్వం చేసిన హత్యే. ప్రభుత్వంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి. సాల్మన్ హత్యను కోర్టులు సుమోటోగా తీసుకోవాలి. రాష్ట్రంలో దళిత వ్యతిరేక ప్రభుత్వం ఉంది. దళితులంతా ఒకసారి ఆలోచన చేయాలి. పోరాటమా.. శరణమా తేల్చుకోవాలి. వైఎస్సార్సీపీ కార్యకర్తల హత్యలపై ప్రజా ఉద్యమం చేస్తాం' అని చెప్పుకొచ్చారు.

# లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజి (తరువాయి)

ఏపీకి రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి, ఐటీ, క్వాంటమ్ అంటూ ఏపీని సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు అని లోకేశ్ అన్నారు. అంతకుముందు మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు ఎన్ఆర్ఐ తెదేపా నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేశ్ అక్కడి నుంచి దావోస్‌కు వెళ్లనున్నారు. ఏపీని నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 90వ దశకంలోనే భారత్‌కు తొలి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు.

# మరోమారు ట్రంప్ అసహనం

(మొదటి పేజి (తరువాయి)

ఇకపై తాను ఆ దిశగా ఆలోచించనని ట్రంప్ తేల్చి చెప్పారు. అమెరికాకు ఏది ప్రయోజనకరమో దాని గురించి మాత్రమే తాను ఆలోచిస్తానని చెప్పారు. తనకు నోబెల్ బహుమతి రానందునే ప్రపంచ వ్యవహారాల పట్ల తన దృక్పథం మారిందని ఆ లేఖలో ట్రంప్ పేర్కొన్నారు. నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడం వల్ల కలిగిన నిరాశ నుంచే గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నాన్ని ప్రారంభించానని ఆ లేఖ ద్వారా ట్రంప్ పరోక్షంగా అంగీకరించారని పబ్లిక్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్ అభిప్రాయపడింది. కాగా, అమెరికా అధ్యక్షుడి నుంచి తాను ఓ లేఖను అందుకున్నట్టు నార్వే ప్రధాన మంత్రి స్టోర్ స్థానిక వార్తాపత్రిక 'ఆఫ్టెన్‌పోస్టెన్'కు వెల్లడించారు. నార్వే, ఫిన్లాండ్, ఇతర ఐరోపా దేశాలపై సుంకాలు విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి తాను ట్రంప్‌నకు ఒక లేఖ పంపానని తెలిపారు. ఆ లేఖకు ప్రతిస్పందనగా ట్రంప్ తన అసంతృప్తిని వెల్లడించారని స్టోర్ పేర్కొన్నారు. ట్రంప్ నుంచి తనకు వచ్చిన లేఖలో ఉన్న విషయాలు పైన పేర్కొన్నవే అని కూడా స్టోర్ ధ్రువీకరించారు.

# మానవ వనరుల కొరత

(మొదటి పేజి (తరువాయి)



వివిధ కంపెనీలతో ఏపీని కనెక్ట్ చేసేందుకు రాయబారి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కంపెనీలకు మానవ వనరులు అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందన్నారు. మరోవైపు సీఎం చంద్రబాబుతో ఈరోస్ ఇన్నోవేషన్ సంస్థ ఛైర్మన్ కిషోర్ భేటీ అయ్యారు. 'దావోస్ మ్యాన్' అంటూ చంద్రబాబును ఆయన కొనియాడారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీ రామేశ్వర స్వామి
శ్రీ ధర్మస్థల మంజునాథ స్వామికి అన్నాభిషేకం చేసిన దృశ్యం

## శ్రీ రామేశ్వర స్వామి, శ్రీ మంజునాథ స్వామి ఆలయాలలో మాఘమాస పూజలు

### శ్రీ రామేశ్వర స్వామికి పంచామృతాభిషేకం... శ్రీ మంజునాథ స్వామికి అన్నాభిషేకం...

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 19 :**
బెళుగుప్పలో వెలసిన మరకత లింగ శ్రీ రామేశ్వర స్వామి, శ్రీ ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయాలలో మాఘ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరకత లింగ శ్రీ రామేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు గ్రామస్తుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయంలో అర్చకులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అన్నాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పూజల్లో పాల్గొన్న భక్తులు మహాశివపురాణం చదివారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



బెళుగుప్పలో పిచ్చుక గూళ్లను సుజిలాన్ ఫౌండేషన్ మద్దతుతో ఉచితంగా అందజేస్తున్న సాహస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అమరేష్

## పిచ్చికలు గూళ్లు పంపిణీ

**బెళుగుప్ప(తెలుగోడు ) జనవరి 19 :**
బెళుగుప్పలో సోమవారం సుజ్‌లాన్ ఫౌండేషన్ మద్దతుతో, సాహస్ సంస్థ అమలు చేస్తున్న బెళుగుప్ప ప్రగతి పథం ప్రాజెక్ట్‌లో భాగంగా సీచ్చుక గూళ్లు (బాక్స్) సాహస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అమరేష్ పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, పోలీస్ స్టేషన్, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాలేజీ అధ్యాపకులకు, పోలీసులకు, పంచాయతీ కార్యదర్శి మంజునాథ్ కు పిచ్చుక గూళ్లు 31 బాక్స్ లు పంపిణీచేసి ఇన్స్టాల్ చేయడం జరిగిందన్నారు. సాహస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అమరేష్ మాట్లాడుతూ పిచ్చకలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.



బెళుగుప్ప పిచ్చుకల గూళ్లు పంపిణీ చేస్తున్న సాహస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అమరేష్

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని పిచ్చుకలకు గుళ్ళు, నీరు పెట్టడానికి పంపిణీ చేసిన బాక్సులు అనుకూలంగా ఉన్నాయన్నారు. విద్యుత్, సెల్ టవర్ల రేడియేషన్ ద్వారా ప్రకృతిలో పిచ్చుకల శాతం తగ్గిపోయే ప్రమాదం ఉందని వాటిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.



బెళుగుప్ప పిచ్చుకల గూళ్లు పంపిణీ చేస్తున్న సాహస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అమరేష్

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

### కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం .. టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ..

**పామిడి (తెలుగోడు), జనవరి 19 :**
రైతులకు బాసటగా నిలుస్తూ నాణ్యమైన ఎరువులు, విత్తనాలను సరఫరా చేయటం వారి ఉత్పత్తులు కొనుగోలు చేసే విషయంలో ప్రత్యేక దృష్టిని సారించి ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా గిట్టుబాటు ధరను కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ గోడౌన్‌లో మార్కుఫెడ్, నాఫెడ్ ఆద్వర్యంలో నెలకొల్పిన కందుల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించారు. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. బహిరంగ మార్కెటులో కందుల క్వింటాకు రూ.7 వేల వరకూ మాత్రమే ఉందని రైతులకు లబ్ది చేకూర్చాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం కందుల కనీస మద్దతు ధర రూ.8 వేలుగా నిర్ణయించిందని అందువల్ల మార్కుఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మండల సమాఖ్య వెలుగు కార్యాలయంలో జెండర్ రిసోర్స్ సెంటరును గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించారు. మహిళల సాధికారత కోసం ఏర్పాటు చేయబడిన కేంద్రమే జెండర్ రిసోర్స్ సెంటర్ అని ఆర్థిక సమాజిక న్యాయ మానసిక సమస్యలకు పరిష్కారం చూపిస్తుందన్నారు. స్వయం సహాయక సంఘాల



జెండర్ రిసోర్స్ సెంటరును ప్రారంభిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్



కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

మహిళలకు సాంకేతిక సహాయం శిక్షణ నైపుణ్య అభివృద్ధి చట్టపరమైన సలహాలను అందించి మహిళల హక్కులను శ్రేయస్సును పెంపొందించటమే లక్ష్యమని ఇది వారికి ఒక భరోసా కేంద్రాంగా ఉంటుందన్నారు. అంతకుముందు వ్యవసాయ, వెలుగు అధికారులు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కు ఘనస్వాగతం పలుకుతూ ఆయనను సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ, డిపిఎం రవీంద్రబాబు, ఏపిఎం నల్లప్ప, మండల సమాఖ్య అద్యక్షురాలు లలిత, మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, గుత్తి మార్కెటుయార్డ్ చైర్మన్ గుర్రాల సూర్య ప్రతాప్, వైస్ చైర్మన్ కొట్టం మాలిక్, మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకరచౌదరీ, పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, టిడిపి క్లష్టర్ ఇంచార్జ్ జింకల సంజీవకుమార్, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌసుపీర, మాజీ రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, పట్టణ రూరల్ కన్వీనర్లు బొమ్మా మోహన్, సురేష్ రెడ్డి, మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, నాయకులు రాజేష్ నాయక్, కరూరు శివశంకర్, గాదిలింగగౌడ్, ఆనంద్, మారుతీవరప్రసాద్ రెడ్డి, వెంకటేష్, సుదర్శన్, పాళ్యం శేఖర్. దేవదాస్, రంగస్వామి, రాజు, శ్రీనివాసులు, సుంకప్ప, నిరంజన్, ఓబులేసు, సూర్యనారాయణరెడ్డి, భాస్కర్ నాయుడు, చీమల రాము, నాగిరెడ్డి, జనసేనపార్టీ అద్యక్షులు ధనుంజయ, బిజెపి అద్యక్షులు అంజినాయక్, నాయకురాలు పూజరి లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.



స్వయం సహాయక సంఘాల మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న గుమ్మనూరు ఈశ్వర్.
స్వయం సహాయక సంఘాల మహిళలతో ప్రమాణం చేయిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

## కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నరసాపురం ప్రసాద్, మాజీ ఎంపిటిసి కంచిరాముడు.. మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్...

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 19 :**
ప్రభుత్వం రైతుల వద్ద నుంచి కందులను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పృథ్విసాగర్, టీడీపీ అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరసాపురం ప్రసాద్ మాజీ ఎంపీటీసీ కంచిరాముడు పేర్కొన్నారు. సోమవారం బెళుగుప్పలోని తగ్గుపర్తి వెంకటనాయుడు మిల్లులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కందులు కొనుగోలు కేంద్రాన్ని టీడీపీ అనంతపురం పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు నరసాపురం ప్రసాద్, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, నక్కలపల్లి వెంకటరామిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్, మార్క్ ఫెడ్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ సహకారంతో రైతుల నుండి కనీస మద్దతు ధరపై కందులను క్వింటాలు 8 వేల రూపాయలకు కొనడం జరుగుతుందని తెలిపారు. మార్క్ ఫెడ్ వారికి విక్రయించడం కొరకు రైతులు ఖచ్చితంగా వారి గ్రామానికి సంబంధించిన రైతు సేవా కేంద్రాల నందు పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. మార్క్ ఫెడ్ వారికైతే కందులు కొనుగోలు కేంద్రం నందు పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మార్క్ ఫెడ్ ద్వారా అయితే ఎకరానికి



బెళుగుప్పలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు నరసాపురం ప్రసాద్, కంచిరాముడు, వెంకటరామిరెడ్డి, నక్కలపల్లి వెంకటరామిరెడ్డి, ఏవో పృథ్వి సాగర్

గరిష్టంగా నాలుగు క్వింటాళ్లు , నాఫెడ్ ద్వారా అయితే ఎకరానికి గరిష్టంగా 5 క్వింటాలను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బయట మార్కెట్లో కందులకు ధర తక్కువగా ఉందని రైతులకు నష్టం జరగరాదన్న ఉద్దేశంతో ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించి కొనుగోలు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అనంతపురం పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు నరసాపురం ప్రసాద్, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, నక్కలపల్లి వెంకటరామిరెడ్డి, హమాలీ యూనియన్ అధ్యక్షులు మారెన్న, రైతులు పాల్గొన్నారు.



శ్రీనివాసులు అరెస్ట్ వివరాలను వెల్లడిస్తున్న సిఐ రామారావు

## బాలికకు నిప్పు అంటించిన కేసులో నిందితుడి అరెస్ట్

**గుత్తి తెలుగోడు జనవరి 19.**
గుత్తి మండల పరిధిలోని బేతాపల్లి గ్రామంలో ఈ నెల 16న ఐదో తరగతి బాలికల లక్ష్మిపై కిరోసిన్ పోసి నిప్పంటించిన కేసులో గ్రామానికి చెందిన చాకలి శ్రీనివాసులును అరెస్ట్ చేసినట్లు గుత్తి సీఐ రామారావు తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గ్రామానికి చెందిన శ్రీనివాసులు సమీప బంధువు రామాంజనేయులు ఇద్దరు స్నేహితులు. చిన్న విషయమై ఇద్దరి మధ్య వాదోపవాదాలు పెరిగే ఘర్షణ పడ్డారు. జరిగిన దాన్ని మనసులో ఉంచుకున్న శ్రీనివాసులు ఇంటికి వెళ్లి సమీపంలోని దుకాణంలో పెట్రోల్ కొనుక్కొని వచ్చి ఇంటిలో ఉన్న లక్ష్మీ , ఆమె తమ్ముడుపై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. లక్ష్మీ తీవ్ర గాయాలకు గురైంది. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు గుత్తి ప్రభుత్వాసుపత్రిక తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం అదనపు వైద్య సేవల కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటనపై అప్పట్లో గుత్తి పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం శ్రీనివాసులు గుత్తి రైల్వే బుకింగ్ కార్యాలయం వద్ద ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు దుపులోకి తీసుకున్నారు. రిమాండ్‌కు తరలించినట్లు గుత్తి సీఐ రామారావు తెలిపారు



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

## ఇంటింటికి సిపిఎం కరపత్రాలు పంపిణీ

**గుత్తి తెలుగోడు జనవరి 19.**
గుత్తి, గుత్తి ఆర్ఎస్‌తో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం సిపిఎం నాయకులు కార్యకర్తలు ఇంటింటికి సిపిఎం పేర కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనెల 18వ తేదీ నుండి 21 వరకు తేదీ వరకు "ఇంటింటికి సిపిఎం" పేరుతో జాతీయ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలని సిపిఎం ఆధ్వర్యంలో గుత్తి ఆర్ ఎం బి బంగ్లా నుండి బైక్ ర్యాలీగా గుత్తి మండలంలోని ఊటకల్లు, బేతపల్లి యంగనపల్లి , ధర్మాపురం,బాచుపల్లి,కరిటికొండ గ్రామాల్లో " ఇంటింటికి సిపిఎం కరపత్రాలను పంపిణీ చేస్తూ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధాతధంగా కొనసాగించాలని" , జిరాంజీ పేరుతో వస్తున్న కొత్త పథకాన్ని రద్దు చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉటకల్లు గ్రామంలో ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని తెలిపారు
ఈ చట్టం రావడం వలన పేద ప్రజలకి నష్టం కలిగించే విధంగా ఉంది కొత్త చట్టం వస్తే కూలీలు పని ని డిమాండ్ చేసే హక్కు కోల్పోతారని కేంద్ర ప్రభుత్వం మే ఏ పని కల్పించాలని డిసైడ్ చేస్తుంది ఉపాధి కూలీలు అడిగిన పని పెట్టడానికి వీలు ఉండదని కనుక వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఎం మండల కార్యదర్శి వి నిర్మల మండల కమిటీ సభ్యులు మల్లేష్ మల్లికార్జున మద్దిలేటి సిపిఎం పార్టీ కార్యకర్తలు అశోక్ చందు గంగాధర్ ఓన్నూరమ్మ ఊర్మిళ శేఖర్ శివ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి విద్యార్థులు బడికి డుమ్మా కొట్టకుండా చూడాలి

### గైర్హాజరైన విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన.. డివైఇఓ మల్లారెడ్డి..

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 19 :**
పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపి తమ పని అయిపోయిందని, అంతా అయ్యవార్లే చూసుకుంటారని నిర్లక్ష్య ధోరణిలో ఉన్న తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లే పిల్లలను వ్యవసాయ పనులకు, ఇంటి పనులకు ఉంచుకుని పాఠశాలకు గైర్హాజరు చేస్తున్నారు. ముఖ్యంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న కొంతమంది తల్లిదండ్రుల విద్యార్థులను కూడా అన్ని పనులకు వాడుకుంటున్నారు. కొంతమంది తల్లిదండ్రులు విద్యార్థులు బడికి వెళ్తున్నారా లేదా అని కూడా చూడట్లేదు. ఇలాంటి ధోరణి తో గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో చదువులు సన్నగిల్లుతున్నాయి. దీన్ని అధిగమించడానికి డివైఈవో మల్లారెడ్డి ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు.బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి నెలలోనూ 100 శాతం హాజరైన అన్ని తరగతుల లోని విద్యార్థులకు ప్రార్థన సమయంలో వారికి బహుమతులను ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. గత సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో 550 మార్కులు సాధించిన విద్యార్థులను డివైఈవో మల్లారెడ్డి సొంత ఖర్చులతో బెంగళూరు నుండి హైదరాబాదుకు విమాన ప్రయాణం చేయించి 10 వ



దుద్దేకుంటలో పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థులు ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న డివైఈవో మల్లారెడ్డి

తరగతి విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపారు. విద్యార్థుల 100 శాతం హాజరు, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని విద్యార్థులను వివిధ రకాలుగా ప్రోత్సహిస్తున్న డివైఈవో మల్లారెడ్డికి సెల్యూట్ చేస్తున్నారు.
అందులో భాగంగానే వారం రోజులు సంక్రాంతి సెలవులు పూర్తి అయి సోమవారం పాఠశాలలో పునః ప్రారంభమైతే పలు పాఠశాలలో హాజరు శాతం తక్కువగా ఉండడంతో పాటు గైర్హాజరైన పదవ తరగతి విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులకు చదువు యొక్క ప్రాముఖ్యత, గైర్హాజాతో నష్టాలు, పదవ తరగతి విద్యార్థులకు జరిగే నష్టాల గురించి డివైఇఓ మల్లారెడ్డి విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. డి వై ఈ ఓ మల్లారెడ్డి సోమవారం తగ్గుపర్తి, దుద్దేకుంట గ్రామాలలో పదవ తరగతి విద్యార్థులతో పాటు, ఎక్కువ కాలం గైర్హాజరైన విద్యార్థులను గుర్తించి వారి ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలకు సమయం దగ్గర పడిందని ఈ సమయంలో పదవ తరగతి విద్యార్థులను ఏ తల్లిదండ్రులు కూడా వ్యవసాయ పనులకు, ఇంటి పనులకు ఉపయోగించుకోరాదని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థిని తల్లిదండ్రులు ప్రతి రోజు పాఠశాలకు తప్పకుండా హాజరు చేయాలన్నారు. అప్పుడే మీ పిల్లల భవిష్యత్తు బంగారు బాట అవుతుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డివైఈవో మల్లారెడ్డితో పాటు సీఆర్పీ ఎర్రిస్వామి వెళ్లారు.



తగ్గుపర్తిలో పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డివైఇఓ మల్లారెడ్డి

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### కేజీబీవీ, ప్రభుత్వ వసతి గృహాలలో మలాథియన్ మందు పిచికారి.. డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య..

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 19 :**
విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో, జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం హెల్త్ డివిజన్ పరిధిలోని కేజీబీవీ, బాలురు, బాలికల వసతి గృహాలలో మలాథియన్ స్ప్రేయింగ్ చేయించినట్లు కళ్యాణదుర్గం డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య పేర్కొన్నారు.సోమవారం బెళుగుప్ప మండలం పరిధిలోని కేజీబీవీ, ప్రభుత్వ వసతి గృహాలలో జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య ఆధ్వర్యంలో బెళుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, మలేరియా వర్కర్ల టీం మలాథియన్ మందును స్ప్రే చేశారు. సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తమై మలాథి యన్ డబ్ల్యూ డిపి 25శాతం క్రిమిసంహారకమందును దోమల నివారణ కొరకై ఖాళీగా ఉన్న



కేజీబీవీలో మలాథియన్ మందు స్ప్రే చేస్తున్న దృశ్యం



బెళుగుప్ప హాస్టల్లో మలాథియన్ మందు స్ప్రే చేస్తున్న వైద్య సిబ్బంది, మలేరియా టీం సభ్యులు

బాలురు, బాలికల వసతి గృహాలలో భవిష్యత్తులో జ్వరాలు దరిచేరకుండా పిచికారి చేస్తున్నట్లు కళ్యాణదుర్గం డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య సోమవారం కేజీబీవీ, ప్రభుత్వ వసతి గృహాలలో బెళుగుప్ప బీసీ హాస్టల్, వెంకటాద్రిపల్లి ప్రభుత్వ హాస్టల్‌లో మలాథిన్ మందు స్ప్రేయింగ్ చేయించారు.
ప్రభుత్వ వసతి గృహాలలో మలాథియన్ డబ్ల్యూటిపి 25 శాతం క్రిమిసంహారకమందును పిచికారి చేయించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య శ్రేయస్సు దృష్ట్యా దోమల నివారణ కొరకై దోమ కాటు బారి నుంచి వారిని ఆరోగ్యపరంగా సీజనల్ వ్యాధుల రక్షించడానికి ముందు జాగ్రత్తగా మలాథియన్ మందును పిచికారి చేస్తున్నట్లు సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య తెలియజేసినారు. ఈ కార్యక్రమాన్ని ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, మలేరియా వర్కర్ల టీం పాల్గొన్నారు. బెళుగుప్ప మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీహెచ్ ఓ, విజయకుమార్, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, కేజీబీవీ ఎసచవతీతీచ నాగరత్నబాయి, హాస్టల్ వార్డెన్ నాగరాజు, హెల్త్ అసిస్టెంట్ గోవిందు, అజయ్, ఏఎనచవతీతీచమ్ లు రాధమ్మ, భారతి ఎమ్మెల్ హెచ్ పి భవానీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జడే శంకరేశ్వర స్వామి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

*శివనామ స్మరణతో మారుమోగిన ఆలయం..*

**అగళి (తెలుగోడు), జనవరి 19 :**
మండల కేంద్రంలోని చోళ రాజుల కాలం నాటి పురాతన శ్రీ జడే శంకరేశ్వర స్వామి ఆలయం హరహర మహాదేవ శంభో శంకరా శివనామ స్మరణతో మారుమోగింది. ప్రతి సోమవారం ఉదయం ఆరు గంటల నుంచే స్వామి వారికి అభిషేకాలు, రంగు రంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించి మహా నైవేద్యం సమర్పించి అర్చనలు విశేష పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఉదయాన్నే ప్రత్యేక అలంకరణలో శ్రీ జడే శంకరేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయానికి భక్తులు మహిళలు భక్తిశ్రద్ధలతో భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేసి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.





చైర్మన్ లక్ష్మీనారాయణకు సన్మానం చేస్తున్న సింగిల్ విండో అధ్యక్షులు ఎన్ గణేష్

# రాష్ట్ర కుంచిటీగ ఒక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

**అమరాపురం (తెలుగోడు), జనవరి 19 :**
అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం కార్యాలయానికి సోమవారం రాష్ట్ర కుంచిటి ఒక్కలిగా చైర్మన్ లక్ష్మీనారాయణ రావడంతో మండల సింగల్ విండో ప్రెసిడెంట్ ఎన్. గణేష్ శాలువాలు, పూలమాలలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి టివిఎన్టియుసి కార్యదర్శి విరుప సముద్రం మంజన్న, వలస పంచాయతి కన్వీనర్ బి. ఎస్. నాగరాజు ,బీసీ. సెల్ కార్యదర్శి రామ్మూర్తి. కో క్లస్టర్ చన్నప్ప, రఘు, శివ పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

*8 మంది అరెస్ట్ ,రూ.17,840 నగదు స్వాధీనం..*

**హిందూపురం (తెలుగోడు) జనవరి 19:**
శ్రీ సత్య సాయి జిల్లాలో అక్రమ పేకాటను కట్టడి చేసే దిశగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు చర్యలు వేగవంతం చేశారు. హిందూపురం పట్టణంలోని రహమత్ పూర్ ప్రాంతంలో పేకాట సాగుతున్నట్టు అందిన సమాచారం మేరకు హిందూపురం టూ టౌన్ టూ టౌన్ సీఐ కరీం, ఎస్సైలు తమ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 8 మంది పేకాటరాయలను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.17,840 నగదు, 8 సెల్?ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ కార్యకలాపాలతో ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్న పేకాట స్థావరాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్రమ జూద కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



పేకాట స్థావరంపై దాడులు నిర్వహించిన పోలీసులు

# తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

**12 గంటలకు ప్రారంభం..**
**12:40కి ముగింపు..**
**40 నిమిషాలే సమావేశం..**
**చివర్లో వచ్చిన ఇద్దరు వైసిపి సర్పంచులు..**
**సమస్యలపై చర్చించని ప్రజాప్రతినిధులు..**
**నివేదిక చదివి వినిపించిన అధికారులు..**

**అగళి (తెలుగోడు), జనవరి 19 :**
అగలి ఎంపీడీవో కార్యాలయం సమావేశ భవనంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగానే కొనసాగింది. ఈసమావేశం ఎంపీపీ రేణుక అధ్యక్షతన జరిగింది.సమావేశం ప్రారంభానికి ముందు యోగివేమన జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో ఉపాధి హామీ పథకం ఏపీవో మంజునాథ్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ వికసిత్ భారత్ జి రామ్ జి పేరు మార్చామన్నారు గతంలో నూరు రోజుల పని ఉన్న ప్రస్తుతం 125 రోజులకు పెంచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40% కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులతో ఉపాధి హామీ పనులు జరుగుతాయని అన్నారు.హౌసింగ్ ఏఈ కిషోర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 2265 ఇండ్లకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని ఇల్లు మంజూరు అయిన వెంటనే నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఓవర్ ట్యాంకర్ నిర్మాణాలు జరుగుతున్నాయని, త్వరలోనే పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం రామనపల్లి అగళి గ్రామాలలోని వాటర్ ట్యాంక్ నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు ప్రభుత్వ వైద్యాధికారి చిదానంద వైద్యం కోసం వచ్చే రోగులకు



యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు అధికారులు

మండలంలోని అన్ని ప్రాంతాలలో సిబ్బంది వైద్య పరీక్షలు చేయడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారని జడ్పిటిసి ఉమేష్ ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో మాట్లాడేందుకు సరైన నివేదిక లేకున్నా సమావేశానికి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు .మిగతా శాఖలకు చెందిన అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. సమావేశం ప్రారంభమైన 20 నిమిషాలలోనే ప్రజా ప్రతినిధులు బయటికి వెళ్లారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి ఉమేష్,ఎంపీడీవో గంగాధర్,సింగల్ విండో అధ్యక్షుడు కుమారస్వామి, మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎంఆర్ శివరాములు, సింగిల్ విండో డైరెక్టర్ శివప్ప, ఎస్సై శోభారాణి, శ్రీరాములు, డిప్యూటీ ఎంపీడీవోలు పద్మ,రెడ్డి ప్రకాష్,వార్డెన్ సికిందర్ భాష, అగళి సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, వ్యవసాయాధికారి నాగరాజు,వెలుగు ఏపిఎం సురేష్, పరిపాలన అధికారి రాజేంద్రప్రసాద్, ఎంఈఓ-2 చంద్రశేఖర్ నాయుడు, ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ శాఖలఅధికారులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఏపీవో మంజునాథ్. సమావేశంలో పాల్గొన్న అధికారులు



శ్రీ కేంచమాంబా దేవికి విశేష పూజలు నిర్వహిస్తున్న సూగూరు నాగమ్మ కుటుంబీకులు

# వైభవంగా శ్రీ కెంచమాంబ దేవికి అభిషేకం, విశేష పూజలు

**అమరాపురం (తెలుగోడు), జనవరి 19 :**
. మండల పరిధిలో గౌడన్నకుంట గ్రామంలో వెలిసిన శ్రీ కెంచమాంబా దేవి ఆలయంలో శ్రీ కెంచమాంబ దేవికి అభిషేకం, కుంకుమార్చన, విశేష పూజలను అర్చకులు చిదానంద స్వామి నిర్వహించారు. శ్రీ కేంచమాంబ దేవికి పూలతో అలంకరణ చేసి వచ్చిన భక్తాదులకు మహా మంగళ హారతి, తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ కేంచమాంబ దేవి ఆలయంలో పూజ సేవకులు సూగురు నాగమ్మ కుటుంబ సభ్యులు విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో చుట్టుపక్కల గ్రామాల నుండి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు.



కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, కూటమినేతలు

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 19 :**
బత్తలపల్లిలో రైతులకు మద్దతు ధర కల్పించే ఉద్దేశంతో కందుల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. బత్తలపల్లిలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న వ్యవసాయ గోదాముల వద్ద ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాన్ని కూటమి నేతలు, వ్యవసాయ అధికారులు కలిసి ప్రారంభించారు.మండలంలోని రైతులు పండించిన కందులను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం క్వింటా రూ.8,000కు కొనుగోలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రం మంగళవారం ఉదయం 7 గంటల నుంచి రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.మండలంలో కంది పంట సాగు చేసిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంటను ప్రభుత్వానికి విక్రయించాలని నేతలు, అధికారులు కోరారు. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో రైతులకు మధ్యవర్తుల బెడద తగ్గి న్యాయమైన ధర లభిస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రామాంజి, టీడీపీ మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, బీజేపీ సీనియర్ నేత ఆకులేటి వీరనారప్ప, క్లస్టర్ ఇన్?చార్జ్ నెట్టెం రమణతో పాటు కందుల కొనుగోలు నిర్వాహకులు బోయపాటి రాము, ముళ్లగురు అయ్యప్ప పాల్గొన్నారు.అలాగే జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, నగేలి లక్ష్మీనారాయణ, ముళ్లగురు వెంకటేష్, చల్లా పుల్లయ్య, చిట్రా నాగభూషణ, బత్తల మనోజ్, పల్లపోతుల శ్రీరాములు, చల్లా నాయుడు, లోకనాథ్, జక్కంపూడి నాగభూషణ, మందల సదాశివ, కృష్ణయ్య, వీరనారప్ప, బీదల రవి, వడ్డే రాజు, సాకే శ్రీనివాస్, గోగుల బాలకృష్ణ, తరిగోపుల చౌదరి, మైకు వన్నూరప్పతో పాటు బీజేపీ నేతలు కావేటి మల్లికార్జున, ముసుగు రామచంద్ర, గోనుగుంట్ల విశ్వనాథ్, ప్రసాద్ మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలాజీ పాఠశాల తనిఖీ

*మండల విద్యాధికారి శ్రీధర్ ..*

**రొళ్ల, (తెలుగోడు) జనవరి 19 :**
స్థానిక మారుతీ నగర్‌లోని బాలాజీ ప్రాథమికొన్నత పాఠశాల ను సోమవారం మండల విద్యాధికారి శ్రీధర్ తనిఖీ చేశారు.ఉపాధ్యాయుల హాజరు పట్టిక, పిల్లల హాజరు పట్టిక, సీసీ రిజిస్టర్ వాహనాలకు సంబంధించిన పలు రికార్థులను, డ్రైవర్ లైసెన్సు వంటి వాటిని తనిఖీ చేసి పలు సూచనలు అందించారు.ప్రభుత్వ నిబంధనలు మేరకు పాఠశాల నిర్వహించాలన్నారు. పిల్లలను బస్ లో తీసుకెళ్ళే టప్పుడు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించి వారి వారి గమ్యాలకు చేర్చాలన్నారు.



ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న ఎంఇఓ శ్రీధర్

# పశువుల సంక్షేమానికి సర్కారు పెద్దపీట

**బత్తలపల్లి, అప్పరాచెరువులో ఉచిత పశువైద్య శిబిరాలు**
**పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**కూటమి నాయకులు, పశువైద్యాధికారులు..**

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 19 :**
రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, ప్రభుత్వం చేపట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను రైతులు, గొర్రెల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని బత్తలపల్లి ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. శ్రీనివాసులు, పశు వైద్యాధికారి గురునాథ్ రెడ్డి, కూటమి నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని బత్తలపల్లి, అప్పరా చెరువు గ్రామాలలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు.



ఉచిత పశు వైద్య శిబిరాలను ప్రారంభిస్తున్న వైద్యాధికారులు, కూటమినేతలు



పోస్టర్లను విడుదల చేస్తున్న పశు వైద్య సిబ్బంది, కూటమి నేతలు, రైతులు

ఈ శిబిరాలను కూటమి నాయకులు టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, బిజెపి మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, సుబ్బరాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణలతో కలిసి అధికారులు ప్రారంభించారు. పశు వైద్యాధికారి గురునాథ్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన శిబిరాలలో సాధారణ చికిత్సలు 118 పశువులకు వైద్యం అందించగా, 474 పాడిపశువులకు నత్తల నివారణ మందులు వేశారు. ఐదు ఆవులకు కృత్రిమ గర్భధారణ,47 పశువులకు గర్భకోశ పరీక్షలు చేసి చికిత్స అందించారు. అనంతరం కూటమి నాయకుల ముఖ్యంగా పశు బీమా పథకం గురించి వివరిస్తూ.. ప్రభుత్వం 85% ప్రీమియం భరిస్తుందని, రైతు కేవలం 15% వాటా కడితే సరిపోతుందన్నారు.రూ. 30,000 విలువైన పశువుకు రైతు కేవలం రూ. 28 మాత్రమే చెల్లించి బీమా పొందవచ్చని, ఈ విషయాన్ని గ్రామాల్లో పాడి రైతులకు వివరించాలని పశు వైద్య సహాయకులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కావేటి మల్లికార్జున,శ్రీరాములు, మనోజ్, పశువైద్య సిబ్బంది సురేష్ నాయక్, మారుతి, సాయి ప్రణవి, సల్మాన్ రాజు, వి శ్రీనివాసులు, టి శ్రీనివాసులు, నందిని, ప్రియా, పశువైద్య

## అప్పారావుకి అభినందనలు

**గుంటూరు (తెలుగోడు), జనవరి 19 :**
గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్‌గా ఎన్నికైన అప్పారావుకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కూచి హరిప్రసాద్ గుంటూరు జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

**జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్..**

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 19 :**
ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సత్య సాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యలు తెలియజేసేందుకు వచ్చిన వికలాంగుల వద్దకు స్వయంగా ఎస్పీ వెళ్లి వారి సమస్యను సావధానంగా విని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా మొత్తం 62 పిటిషన్లు అందాయి. ప్రతి పిటిషనర్ సమస్యను లోతుగా విన్న జిల్లా ఎస్పీ, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదులను స్వీకరించి



ప్రజా సమస్యలు వింటున్న ఎస్పీ సతీష్ కుమార్



దివ్యాంగురాలితో మాట్లాడుతున్న ఎస్పీ సతీష్ కుమార్

సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ప్రజా ఫిర్యాదుల వేదికలో వచ్చిన సమస్యలపై త్వరితగతిన స్పందించి నిర్ణీత గడువులోగా చట్టపరమైన పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను పూర్తి స్థాయిలో విచారించి, మొదటిసారే చట్ట పరిధిలో పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాధితులకు పోలీసులపై నమ్మకం కలిగేలా అర్జీల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు, భూ సమస్యలు, వ్యక్తిగత , సామాజిక అంశాలకు సంబంధించిన 62 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఇందిర, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్?బీ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సీ ఎస్టీ సెల్ సీఐ ఇస్మాయిల్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువునే చెత్తకుప్పగా మారుస్తున్న అధికారులు

**పంచాయతీ చెత్త చెరువులోకి..**
**చెరువులో అక్రమ మట్టి తవ్వకాల జోరు..**
**పట్టించుకోని అధికారులు..**

**నల్లమాడ (తెలుగోడు), జనవరి 29 :**
నల్లమాడ పంచాయతీ పరిధిలోని చెరువు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాశనం అవుతోంది .. గ్రామంలో చెత్తతో సంపద తయారీ కేంద్రం ఉన్నప్పటికీ దాని ప్రయోజనం పూర్తిగా శూన్యంగా మారింది. పంచాయతీ నుంచి వెలువడే చెత్తంతా నేరుగా చెరువులోకి తరలిస్తుండడంతో చెరువు కాలుష్యానికి కేంద్రంగా మారుతోంది. ముఖ్యంగా పంచాయతీ అధికారులే చెరువులో చెత్తను పారవేయమని పారిశుద్ధ్య కార్మికులకు చెబుతుండడం గమనార్హం.
ఇదిలా ఉండగా, ప్రతిరోజూ చెరువులో వందల ట్రాక్టర్ల మేర మట్టిని అక్రమంగా తవ్వి తరలిస్తున్నా సంబంధిత శాఖల అధికారులు పూర్తిగా మౌనంగా ఉన్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇరిగేషన్, రెవెన్యూ



చెరువులో చెత్త పారవేస్తున్న పంచాయతీ చెత్త సేకరణ వాహనం

అధికారులు పరిస్థితిని చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గ్రామంలో వినిపిస్తున్నాయి. దీంతో చెరువు మధ్యలో భారీ లోతైన గుంతలు ఏర్పడ్డాయి. భవిష్యత్తులో వర్షాలు అధికంగా కురిసి చెరువు నిండిపోతే చెరువులో పెద్ద గుంతలు ఉన్న కారణంగా నీటి నిల్వ ఒత్తిడి పెరిగి కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే గనుక జరిగితే కట్ట కింది భాగంలో నివాసాలు వారితోపాటు, ప్రభుత్వ కార్యాలయాలు కూడా దెబ్బతిని తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుంది.
అలాంటి ప్రమాదకర పరిస్థితి తలెత్తకముందే చెరువులో చెత్త వేయడం నిలిపివేయాలని, అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. మరీ ముఖ్యంగా చెత్తను చెరువులో పడవేయడంలో పంచాయతీ అధికారులే చొరవ చూపుతూ చెరువును చెత్త నిలువ కేంద్రంగా మార్చడం శోచనీయం.



నిరంతరంగా మట్టి తవ్వుతుండడంతో గుంతలతో నిండిపోయిన చెరువు



ఎస్సై నిరంజన్ రెడ్డిని అభినందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

## ఎస్సై నిరంజన్ రెడ్డిని అభినందించిన యుటిఎఫ్ నేతలు

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 19 :**
పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ రాష్ట్రంలోనే అత్యుత్తమ పోలీస్ స్టేషన్‌గా సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును అందుకుంటున్నందుకు సోమవారం యుటిఎఫ్ తరపున ఎస్పై నిరంజన్ రెడ్డికి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కౌలన్న, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివకుమార్, ప్రశాంత్ భూపాల్, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు శంకరయ్య మాట్లాడుతూ దేశంలోని 10 అత్యుత్తమ పోలీస్ స్టేషన్ లలో పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ ఒకటిగా ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. జాతీయ స్థాయిలో అత్యున్నత పురస్కారం అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరింత మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఎసచవతీతీచ నిరంజన్ రెడ్డికి యుటిఎఫ్ 2026 క్యాలెండర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు చంద్రపాల్, నల్లారెడ్డి, శ్రీనివాసులు, శ్రీధర్ రావ్, హుసేనప్ప, ప్రభాకర్, వీరన్న, నగేష్, ప్రవీణ్, భాస్కర్, సురేంద్ర, నగేష్, తేజ, రామాంజనేయులు, రమేశ్ పాల్గొన్నారు.

## నౌలేకల్ జెడ్పీ పాఠశాలకు కుర్చీలు విరాళం

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 19 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు డీవైఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 20 కుర్చీలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నాయకులు రాజేంద్ర మాట్లాడుతూ గ్రామ జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులకు కుర్చీల కొరత ఉందని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎలాగైన ఆ సమస్యను పరిష్కరించేందుకు డీవైఎఫ్ఐ గ్రామ కమిటీ సభ్యుల సహకారంతో 20 కుర్చీలను విరాళంగా అందజేశామన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


జెడ్పీ పాఠశాలకు కుర్చీలు అందజేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

## మార్చి ఆఖరు వరకు ఎల్లెల్సీకి పులికనుమ ద్వారా సాగునీరు ఇవ్వాలి

### సీపీఎం ధర్నా

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 19 :**
మార్చి ఆఖరి వరకు ఎల్లెల్సీకి పులికనుమ ప్రాజెక్టు ద్వారా సాగునీరు విడుదల చేయాలని సోమవారం పెద్దకడబూరు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న మాట్లాడుతూ ఎల్లెల్సీ కింద రబీ సీజన్ లో రైతులు అరకొరగా పంటలు సాగు చేశారని గుర్తు చేశారు. తుంగభద్ర డ్యాం నుంచి ఎల్లెల్సీకి సాగునీటి విడుదల నిలిపి వేయడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పులికనుమ ప్రాజెక్టు ద్వారానైనా ఎల్లెల్సీకి మార్చి ఆఖరి వరకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2025 ఖరీఫ్ సీజన్ లో అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఉల్లి సాగు చేసిన రైతులందరికీ పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని కోరారు. అలాగే జాయింట్ ఎల్పీ నెంబర్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ లలిత కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శ్రీనివాసులు, రైతు సంఘం మండల కార్యదర్శి హనుమంతు, నాయకులు బసప్ప, రామన్న, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.


డిప్యూటీ తహసీల్దార్ లలిత కుమారికి వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

## వాసవాంబ మాల ధరించిన ఆర్యవైశ్య మహిళలు

**అమరాపురం (తెలుగోడు) జనవరి 19.**
అమరాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ మహోత్సవం మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు హరీష్ భట్టాచార్యులు పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆర్యవైశ్య మహిళలు వాసవాంబ మాలాధారణ ధరించారు. ఈ


వాసవాంబ మాల ధరించిన మహిళలు


దేవాలయం చేరుకున్న ఆర్యవైశ్య మహిళలు

సందర్భంగా అర్చకులు హరీష్ భట్టాచార్యులు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి మాత మాలాధారణ చేసిన భక్తులు ఆలయం నుంచి హేమావతి వరకు వెళ్లి దేవుని దర్శనం చేసుకుని అక్కడ నుంచి తిరుగు ప్రయాణమై శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం చేరుకున్నారు.

## ఘనంగా ప్రజాకవి వేమన జయంతి వేడుకలు

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 19 :**
పెద్దకడుబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాకవి వేమన జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేమన చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేమన 17వ శతాబ్దానికి చెందిన కవి అని, ఈయన రాసిన వేమన శతకంలోని పద్యాలు సామాజిక స్పృహ నేటి తరానికి ఆదర్శం అని మహాకవి శ్రీశ్రీ ప్రశంసించారని గుర్తు చేశారు. వేమన పద్యాలు జీవిత సత్యాలను తెలియజేస్తాయన్నారు. వేమన పద్యాలు మనిషిని సన్మార్గంలో నడిపిస్తాయని, వేమన పద్యం రాని తెలుగువారుండరంటే అతిశయోక్తి కాదన్నారు. సమాజంలోని కుళ్ళును కడిగేయడానికి, ప్రజల్లో చైతన్యం తీసుకొని రావడమే లక్ష్యంగా సామాన్యుడికి కూడా అర్థమయ్యే రీతిలో పద్యాలు రాశారని, వేమన పద్యాలలో కేవలం నీతి మాత్రమే కాకుండా సమాజంలోని మూఢ నమ్మకాలు, కుల వివక్ష, మత మౌఢ్యంపై తమ సాహిత్యం ద్వారా ప్రశ్నించారని తెలిపారు. విద్యార్థులకు వేమన



ప్రజాకవి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

శతకంలోని పద్యాలతో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించండి

### ఎస్ఐ నిరంజన్ రెడ్డి ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 19 :**
బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలని ఎస్ఐ నిరంజన్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి కోరారు. సోమవారం పెద్దకడబూరు గ్రామంలోని సీఎసచవతీతీచ చర్చి ఆవరణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్య


బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని కోరుతున్న దృశ్యం


బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరమన్నారు. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకంగా ఏర్పడి వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలని సూచించారు. గ్రామాల్లో మరియు సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాలల విద్య మరియు భద్రత కోసం గళాన్ని వినిపించాలని, బాల్య వివాహ రహిత గ్రామాల సాకారానికి మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జయమ్మ, చిట్టెమ్మ, సుకన్య, ఆదిలక్ష్మి, థెరిసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యోగి వేమన విగ్రహావిష్కరణకు తరలిన పెద్దకడబూరు నేతలు

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 19 :**
ప్రజాకవి వేమన జయంతిని పురస్కరించుకుని సోమవారం కర్నూలు నగరంలో ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో వేమన విగ్రహావిష్కరణ మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దకడబూరు ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం మండల గౌరవాధ్యక్షులు నరవ రమాకాంతరెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం యువజన విభాగం మండల కన్వీనర్ సురేష్ రెడ్డి, నాయకులు రాఘవరెడ్డి హాజరై వేమన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగిగా ఉన్న వేమన ప్రజాకవిగా మారారని గుర్తు చేశారు. ప్రజలకు అర్థమయ్యే రీతిలో సరళమైన పద్ధతిలో వేమన శతకాన్ని రాశారని తెలిపారు. వేమన పద్యాలు జీవిత సత్యాలు అని కొనియాడారు. ఇందులో సామాజిక స్పృహ అందరినీ సన్మార్గంలో నడిపిస్తుందని తెలిపారు. అలాగే సమాజంలోనీ


ప్రజాకవి వేమన విగ్రహావిష్కరణలో పాల్గొన్న పెద్దకడబూరు నేతలు

దురాచారాలను, అంటరానితనాన్ని వేమన ఎండగడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన పశు ఆరోగ్య శిబిరాలు

**ఉదయగిరి,వరికుంటపాడు (తెలుగోడు), జనవరి 19 :**
వరికుంటపాడు మండలంలోని ఇసుకపల్లి గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థానిక పశు వైద్యాధికారి వీర హారీరిన్, మధు మర్రిపూడి నేతృత్వంలో పశు ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామ సర్పంచ్ నాగినేని సరోజనమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని పశు ఆరోగ్య శిబిరం ప్రారంభించారు. అనంతరం పాడి రైతులకు జీవాల పెంపకం దారులకు పోషణ పై అవగాహన కల్పించారు. అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం డాక్టర్ మధు పలు రైతులకు సంబంధించినటువంటి సమస్యలను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి రైతులకు అవగాహన కల్పించి అవసరమైనటువంటి వైద్యం అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం పాడి రైతులకు జీవాల పెంపకం దారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి పశు బీమా పథకం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. తద్వారా పశు బీమా పథకం నమోదు అయినట్లయితే పాడి రైతు నష్టపోకుండా ప్రమాదవశాత్తు మృతి చెందినప్పుడు వివిధ అనారోగ్యాలతో సమస్యల వలన మృతి చెందినప్పుడు పశు బీమా పథకం ద్వారా ప్రభుత్వం 30 వేల రూపాయలు బీమా అందజేస్తుంది. కావున పాడి రైతులు జీవన



పశువైద్య చికిత్స శిబిరం నిర్వహించిన దృశ్యం

పెంపకం దారులు ప్రతి ఒక్కరూ తమ యొక్క పశువులకు జీవాలకు భీమా చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. అనంతరం ప్రతి యొక్క పాడి రైతులకు జీవాల పెంపకం దారులకు ఉచితంగా అవసరమైనటువంటి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ శ్రీరామ్ రమేష్, మస్తాన్ సుబ్బరాయుడు బాబు వెంకటేశ్వర్లు వెంగబాబు, ముంజముల్ ఓఎస్ వైద్య సిబ్బంది పాడి రైతులు,జీవాల పెంపకందారులు పాల్గొన్నారు.

## నేడు మల్లినమడుగు చింత తోపు వేలంపాట

### పంచాయతీ అభివృద్ధి అధికారి అజయ్ కుమార్..

**రోళ్ల, (తెలుగోడు) జనవరి 19 :**
మండలంలోని మల్లినమడుగు గ్రామంలోని చింత చెట్లు పల సాయానికి మంగళవారం ఉదయం 10 గంటలకు మల్లినమడుగు గ్రామంలోని బస్టాండ్ ఆవరణంలో సర్పంచ్ శారదమ్మ అధ్యక్షతన బహిరంగ వేలం పాట వేస్తున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి అజయ్ కుమార్ తెలిపారు. చింత పలాసయం పొందడానికి ఆసక్తి ఉన్నవారు



వేలంపాటలో డిపాజిట్ ధర 2000 రూపాయలు చెల్లించి బహిరంగ వేలం పాటలో పాల్గొనాలన్నారు.వేలం పాటలో పాల్గొనే వారు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలన్నారు.వేలం పాట హెచ్చు పాట దారుడికి ఖరారైన వెంటనే మొత్తం అమౌంటు రెండు రోజులు లోపల చెల్లించాలని సూచించారు.హెచ్చు పాటదారుడికి పంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండరాదన్నారు.

## ఘనంగా వేమన జయంతి వేడుకలు

**అమరాపురం (తెలుగోడు), జనవరి 19 :**
అమరాపురం ఎం.పీ.డీ.వో. కార్యాలయంలో సోమవారం వేమన జయంతి వేడుకలను తాసిల్దార్ లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. వేమన చిత్రపటానికి పూలమాలలు, వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, జడ్పిటిసి స్వరక్కా నరసింహమూర్తి, ఈ. ఓ. ఆర్. డి. ప్రసాద్,


వేమన పద్యాన్ని చెబుతున్న మండల కన్వీనర్ కృష్ణమూర్తి



మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మీనరసింహ

ఇంచార్జ్ ఎంపీడీవో ఆరాధ్య, మాట్లాడుతూ వేమన తన పద్యాల ద్వారా సమాజంలో తదితర వాటిని అందించిన మహాకవి యోగి వేమన అన్నారు. ఆయన చెప్పిన పద్యాలలో సమాజంలో కావలసిన అర్థం దాగి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వేమన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమములో రెవిన్యూ కార్యదర్శులు,, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ డైరీ చైర్మన్ అభ్యర్థిగా ఆర్‌వి ప్రసాద్ నాయుడు

### అభినందనలు తెలిపిన కృష్ణారెడ్డి ..

**ఇందుకూరుపేట (తెలుగోడు), జనవరి 19 :**
నెల్లూరు జిల్లా విజయ డైరీ (పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సమితి ) చైర్మన్ అభ్యర్థిని టిడిపి ఖరారు చేసింది. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ తో పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇందుకూరుపేట మండలం కోరుటూరు గ్రామానికి చెందిన ఆర్‌వి ప్రసాద్ నాయుడుని చైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ మేరకు అధికార ప్రకటన విడుదలైంది. ప్రసాద్ నాయుడు తొలిసారిగా జిల్లా స్థాయి పదవికి ఎంపిక కావడం పట్ల శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ గుండాల కృష్ణారెడ్డి అభినందనలు తెలియజేశారు. జిల్లా స్థాయి నేతలు ఆయనకు అభినందనలు తెలిపారు.




మృతి చెందిన రాహుల్

## లక్ష్యంపల్లిలో దంపతుల గొడవ

### కుమారుడి మృతి..

**యాడికి, (తెలుగోడు) జనవరి 19 :**
యాడికి మండల పరిధిలోని లక్ష్యంపల్లి గ్రామంలో భార్యాభర్తల గొడవ ఓ చిన్నారి ప్రాణం తీసింది. రెండు రోజుల క్రితం రమేశ్, మహేశ్వరి దంపతుల మధ్య గొడవ జరగగా, ఆగ్రహంతో రమేశ్ తన భార్యపైకి రాయి విసిరాడు. అది ఆమె వద్ద ఉన్న నాలుగేళ్ల కుమారుడు రాహుల్‌కు బలంగా తగిలింది. దీంతో రాహుల్‌కు తీవ్ర గాయాలైన రాహుల్ ని కర్నూలు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. వీటిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పి.గొల్లహట్టి పాఠశాలను సందర్శించిన ఎం ఇ ఓ శ్రీధర్

**రోళ్ల,(తెలుగోడు)జనవరి 19 :**
మండల పరిదిలోని పి.గొల్లహట్టి ప్రాథమిక సోమవారం ఎం ఇ ఓ శ్రీధర్ పాఠశాలను సందర్శించారు. రిజిస్టర్లు పరిశీలించారు.జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. ఎగ్స్,చిక్కిరైస్ స్టాక్ రిజిస్టర్లు రోజువారీగా, నెలవారగా మెయింటైన్ చేయాలన్నారు. అసెస్మెంట్ బుక్స్, సీసీ ఇ రిజిస్టర్ పరిశీలించారు.ఎఫ్ ఎ -3 మార్క్స్ ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్

## బత్తలపల్లిలో భారీ చోరీ

### *14.5 తులాల బంగారు ఆభరణాలు అపహరణ*

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 19 :**
బత్తలపల్లిలో జరిగిన భారీ చోరీ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. సోమవారం బాధితులు తమ ఇంటిలో జరిగిన బంగారు వస్తువుల చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వివరాల మేరకు బత్తలపల్లిలోని ధర్మవరం రోడ్డులో విజ్ఞానభారతి స్కూల్ సమీపంలో నివాసం ఉంటున్న జాంపుల అప్పస్వామి, రమణమ్మ దంపతుల అద్దె ఇంటిలో నుంచి 14.5 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఈ ఘటన ఈనెల 9వ తేదీన జరిగి ఉండవచ్చునని బాధితులు అనుమానం వ్యక్తం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్ జర్నలిస్ట్ విద్యాసాగర్ మృతి

**హైదరాబాద్ (తెలుగోడు), జనవరి 19 :**
సీనియర్ ఫోటోగ్రాఫర్ జర్నలిస్ట్ విద్యాసాగర్ హఠాన్మరణం చెందారు. ఆయన హిందీ మిలాప్. ఇండియన్ ఎక్స్ ప్రెస్ (బాంబే) లాంటి ప్రముఖ పత్రికలలో పనిచేశారు. ఫ్రీ లాన్స్ వీడియో జర్నలిస్టుగా పలువురు ప్రముఖుల ఫోటోలను అత్యద్భుతంగా తీసి పలు ప్రశంసలు పొందారు. విద్యాసాగర్ తెల్లవారుజామున గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని. కోరుకుంటున్నామని సీనియర్ జర్నలిస్టు కనపర్తి రవి ప్రసాద్ సిహెచ్ శ్రీనివాసరావు కుటుంబానికి సంతాపం తెలియజేశారు



అనుబంధ సంఘాల నాయకులతో చర్చిస్తున్న వైకాపా నేతలు

## ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక అక్రమ కేసులు

వైఎస్సార్సీపీ నేతలు..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 19 :** వైఎస్సార్సీపీని బలహీనపర్చాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా తప్పుడు కేసులు నమోదు చేస్తున్నప్పటికీ పార్టీ మరింత బలోపేతం అవుతోందని వైఎస్సార్సీపీ నేతలు పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేకే కూటమి నేతలు అక్రమ కేసుల రాజకీయాల కు పాల్పడుతున్నారని విమర్శించారు. సోమవారం మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ నాయకుడు చల్లా కృష్ణమనాయుడు అధ్యక్షతన వైఎస్సార్సీపీ అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చల్లా మహేష్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్, మండల అధ్యక్షులు మాదిరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్సీపీ బలపడుతుండటం కూటమి నేతలకు మింగుడు పడటం లేదన్నారు. అందుకే పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. అయితే ఇటువంటి కేసులకు వైఎస్సార్సీపీ ఎట్టి పరిస్థితుల్లో భయపడదని, ప్రజాక్షేత్రంలోనే కూటమిని ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. తప్పుడు, ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందన్నారు. మరోవైపు సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే అందించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ప్రజల్లో విశ్వాసం, సానుభూతి పెరుగుతోందని తెలిపారు. ఈ వాస్తవాన్ని గ్రామస్థాయిలో ప్రజలకు వివరించి పార్టీ ఆదరణను మరింత పెంచాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు చల్లా శ్రీరాములు, మండల ఉపాధ్యక్షులు బ్యాల్ల పెద్దయ్య, రాంభూపాల్ రెడ్డి, బండి వీరనారప్పలతో పాటు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మదనపల్లిలో ఏసీబీ మెరుపుదాడులు

**మదనపల్లె (తెలుగోడు), జనవరి 19 :** విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన కార్యాలయమే లంచాల అడ్డాగా మారిందన్న ఆరోపణలకు మదనపల్లిలో జరిగిన ఏసీబీ దాడులు బలమైన ఆధారంగా నిలిచాయి. అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లిలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంపై సోమవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. డీఈఓ కార్యాలయంలో పని చేస్తున్న ఏడీ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ మున్నా, గుర్రంకొండ ఏబీసీ స్కూల్ కరస్పాండెంట్ శేషాద్రి నాయుడు నుంచి రూ.40 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి చిక్కడం సంచలనంగా మారింది. విద్యా సంస్థలపై నియంత్రణ, అనుమతుల పేరిట అక్రమ వసూళ్లు సాగుతున్నాయన్న ఆరోపణలకు ఈ ఘటన బలమైన ముద్ర వేసింది. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు స్వార్థ ప్రయోజనాల కోసం విద్యా రంగాన్ని వ్యాపారంగా మార్చుతున్నారా అన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి మరికొంత సేపట్లో నిందితుల అరెస్టు వివరాలు, దాడులకు గల పూర్తి కారణాలను వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు మీడియాకు తెలిపారు. కర్నూలులో ఏడి రాజశేఖర్ సొంత ఇంటి లోనూ ఎసిబీ సోదాలు జరుగుతున్నాయని డిఎస్పీ తెలిపారు. రాజశేఖర్ ఇంట్లో ఏకకాలంలో ఏసీబీ అధికారులు దాడులు చేస్తున్నడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

# గొట్లూరులో మారుమోగిన జై శ్రీకృష్ణదేవరాయ నినాదాలు

### శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుకు సమష్టి సంకల్పం .. బలిజ కులస్తుల ఐక్యత చాటిన భారీ శాంతియుత బైక్ ర్యాలీ..

**ధర్మవరం/ముదిగుబ్బ (తెలుగోడు), జనవరి 19 :** ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు అంశంపై బలిజ కులస్తుల ఐక్యత మరోసారి స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా సోమవారం ధర్మవరం పట్టణం మాధవ నగర్?లోని బలిజ కళ్యాణ మండపంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఎస్సై శ్రీరాములు, అచ్యుత లక్ష్మన్నలు మాట్లాడుతూ... తమ ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణదేవరాయల పట్ల గౌరవాన్ని చాటేందుకు సమిష్టిగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.



బైక్ ర్యాలీ నిర్వహించిన బలిజ సంఘం నాయకులు



సమావేశమైన బలిజ సంఘం నాయకులు

అనంతరం ధర్మవరం బలిజ కళ్యాణ మండపం నుంచి శివానగర్, కేశవ నగర్, శాంతినగర్ మీదుగా గొట్లూరు వరకు వందలాది ద్విచక్ర వాహనాలతో భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. గొట్లూరు గ్రామ ఆర్చ్ వద్ద గ్రామ బలిజ కులస్తులు ర్యాలీలో కలసి విగ్రహ స్థలం వరకు ఉత్సాహంగా సాగింది. "జై శ్రీకృష్ణదేవరాయ.. జై జై శ్రీకృష్ణదేవరాయ", "బలిజల ఐక్యత వర్ధిల్లాలి" నినాదాలతో గ్రామం మార్మోగింది. రాయలవారి వారసత్వాన్ని గుర్తుచేస్తూ యువత పెద్ద ఎత్తున పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

తదుపరి గొట్లూరు ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ఆవిష్కరణను త్వరలోనే ఘనంగా చేపడతామని, అందరూ కలిసికట్టుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అయితే విగ్రహం వద్ద పూలదండలు వేసేందుకు అనుమతులు లేవని ధర్మవరం రూరల్ ఎస్సై తెలియజేయడంతో, పోలీసు సూచనలను గౌరవిస్తూ అక్కడి నుంచి శాంతియుతంగా వెనుదిరిగారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతకు ప్రతీకగా నిలిచారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ షేక్షావలి

## ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయండి

తహసీల్దార్ షేక్షావలి ..

**రోళ్ల (తెలుగోడు), జనవరి 19 :** ఈ నెల 23న మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో జరిగే ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ షేక్షావలి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో సోమవారం మండల స్థాయి అధికారులు సచివాలయ ఉద్యోగులు వీఆర్వోలు ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యుల గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఈనెల 23న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలలోని ఇండ్లు లేని నిరుపేదలకు పదివేలు ఇళ్ల పట్టాల పంపిణీ చేసే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ విషయంపై అధికారులు నాయకులు ప్రజలతో మమేకమై మండలంలోని ప్రజలను అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రసాద్, ఏపీవో ఓబులప్ప, ఏపీఎం నాగరాజు మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి తెదేపా మండల కన్వీనర్ జీ.కే ఈరన్న, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రగౌడు, సింగల్ విండో డైరెక్టర్ భరత్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసప్పపాళ్యం నాగరాజు, టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి దొడ్డేరి ఉమేష, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, పంచాయతీ అధ్యక్షులు నారాయణప్ప యూనిట్ ఇంచార్జ్ మీ సవా వెంకటేష్, యువ నాయకులు యోగానంద్, సచివాల ఉద్యోగులు వీఆర్వోలు పాల్గొన్నారు.



వేమన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

## ఘనంగా యోగివేమన జయంతి

**రోళ్ల (తెలుగోడు), జనవరి 19 :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు రవికృష్ణ ఆధ్వర్యంలో శతక కర్త యోగివేమన జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసులు యోగివేమన జీవితచరిత్ర గురించి, యోగివేమన శతకాల గురించి, వాటి అర్థాలు, భావం, మానవ జీవితం లో వేమన శతకాలను వాటి భావాలను అలవారచుకొని ముందుకు సాగాలని సూచించారు. తరువాత విద్యార్థులు వేమన శతకం లోని పద్యాలను శ్రావ్యంగా ఆలపించారు ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు యంజారప్ప, మహాదేవప్ప, రెడ్డప్ప, చంద్రబాబు, శ్రీనివాస్ రెడ్డి మురళి, సంతోష్, కోదండపాని, చంద్రమౌళి, వనజమ్మ, వనజమ్మ, షణ్ముగం, తదితరులు పాల్గొన్నారు.



వేమన జయంతి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

# కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జోరు

### అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు .. సోమందేపల్లిలో రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం.. సీసీ రోడ్లు, డ్రైనేజీలతో మౌలిక సదుపాయాల బలోపేతం.. మంత్రి సవిత..

**సోమందేపల్లి (తెలుగోడు), జనవరి 19 :** సోమందేపల్లి మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వ హయాంలో గ? అభివృద్ధి వేగం పుంజుకుంది. సుమారు రూ.60 లక్షల వ్యయంతో పూర్తయిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం అంతటా అభివృద్ధి సందడి నెలకొంది. దాదాపు వందేళ్లుగా అభివృద్ధికి నోచుకోని గంగమ్మ దేవాలయ పరిసరాల్లో రూ.25 లక్షలతో నిర్మించిన కల్వర్టు, సీసీ



రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి సవిత

రోడ్డును మంత్రి ప్రారంభించి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారు. అలాగే సప్తగిరి కాలనీలో రూ.10 లక్షలు, గాంధీనగర్?లో రూ.5 లక్షలు, పాత ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలు, సాయి నగర్?లో రూ.5 లక్షలు, నల్లగొండరాయునిపల్లిలో రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. వీటితో కాలనీల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడనున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా అమలవుతున్నాయని, ఇవి ప్రభుత్వానికి రెండు కళ్లులాంటివని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై మంత్రి సవితకు ఘన స్వాగతం పలికారు. ప్రజల నుంచి వచ్చిన అభినందనలు కూటమి ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని మంత్రి తెలిపారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి సవిత

## చెన్నైలో గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు మృతి

**చెన్నై, జనవరి 19 :** చెన్నై కళ్లకురుచిలో విషాదం చోటుచేసుకుంది. ఉత్సవాల్లో గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు మృతి చెందారు. బెలూన్లలో గ్యాస్ నిపుతుండగా ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్లు పేలాయి. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా పది మందికి పైగా గాయపడ్డారు.

# 23న మడకశిరలో ఇంటి పట్టాలు పంపిణీ

**అమరాపురం (తెలుగోడు), జనవరి 19 :** మండల కేంద్రమైన అమరాపురం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ లక్ష్మీనరసింహ, ఈ.వో. ఆర్. ప్రసాద్ , ఇంచార్జ్ ఎంపీడీవో ఆరాధ్య, మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి,, జెడ్ పి టి సి స్వరక్కా నరసింహమూర్తి మాట్లాడుతూ వివిధ గ్రామాలలో ఇంటి నిర్మాణం కోసం సచివాలయంలో ఆన్లైన్ లో సొంత స్థలంఉండి ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 23న మడకశిర జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశం దగ్గరికి రావాలని తాసిల్దార్ లక్ష్మి నరసింహ కోరారు. ఇంటి పట్టాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మీనరసింహ



మాట్లాడుతున్న మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి

ఈ నెల 23న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మడకశిర ఎమ్మెల్యే ,టిటిడి బోర్డు సభ్యులు, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. తమ సచివాలయ పరిధిలో ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకున్న వారికి విషయాన్ని తెలియజేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి, పంచాయితీ, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





మాట్లాడుతున్న జెడ్పీటీసీ సోరక్క నరసింహామూర్తి, హాజరైన సచివాలయ సిబ్బంది

# ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 19 :** శ్రీ సత్య సాయి జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పోలీస్, రెవెన్యూ, విద్యుత్, రవాణా, వైద్య ఆరోగ్య శాఖలతో పాటు ఇతర సంబంధిత విభాగాల జిల్లా అధికారులు హాజరయ్యారు. జిల్లాలో మొత్తం 52 ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలు, 42 థియరీ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

ఇంటర్ మొదటి సంవత్సరానికి సంబంధించిన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షను జనవరి 21న, ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను జనవరి 23న నిర్వహించనున్నారు. వొకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు (ఇంటర్ మొదటి, రెండో సంవత్సరాలు) జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయి. జనరల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు (ఇంటర్ ద్వితీయ సంవత్సరం) ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 10 వరకు ఇదే సమయాల్లో నిర్వహించనున్నారు.

ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 42 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నారు. భద్రతా ఏర్పాట్లు: పరీక్షల సమయంలో అక్రమాలకు ఆస్కారం లేకుండా అన్ని పరీక్షా



సమావేశంలో పాల్గొన్న పలు శాఖల అధికారులు



మాట్లాడుతున్న శ్రీ సత్య సాయి జిల్లా డిఆర్ఓ

కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల సంఖ్య: ప్రాక్టికల్ పరీక్షలకు జనరల్ కోర్సుల్లో 6,443 మంది, వొకేషనల్ కోర్సుల్లో 2,687 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. థియరీ పరీక్షలకు ఇంటర్ మొదటి సంవత్సరంలో 11,737 మంది, రెండో సంవత్సరంలో 12,112 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ భద్రత, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, తాగునీరు, రవాణా సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు లోనుకాకుండా పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని అధికారులు ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్, పరీక్షల కమిటీ సభ్యులు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సెకెండ్ ఇన్నింగ్స్‌లో రేణూదేశాయ్

టాలీవుడ్ ప్రేక్షకులకు రేణు దేశాయ్ పేరు ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సెకండ్ ఇన్నింగ్స్‌లో భాగంగా ఆమె కీలక పాత్రలకే ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నారు. రవితేజ హీరోగా నటించిన టైగర్ నాగేశ్వరరావు సినిమాలో కనిపించిన రేణు దేశాయ్, ఆ తర్వాత కూడా పలు అవకాశాలు తనను వెతుక్కుంటూ వచ్చినట్టు ఇటీవల వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రేణు దేశాయ్, సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన సర్కారు వారి పాట సినిమాలో తనకు అవకాశం వచ్చిందని తొలిసారిగా వెల్లడించారు. ఆ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం దర్శక నిర్మాతలు తనను సంప్రదించారని, కథ, పాత్ర రెండూ తనకు బాగా నచ్చాయని ఆమె చెప్పారు. నటించాలనే ఆసక్తి కూడా ఉన్నప్పటికీ, కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఆ అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చిందని తెలిపారు.
అయితే ఆ కారణాలేమిటన్నది మాత్రం ఆమె స్పష్టంగా చెప్పలేదు. ఆ విషయాలు బయటపెడితే అనవసరమైన వివాదాలు చెలరేగే అవకాశం ఉందని భావించి మౌనంగా ఉండటం మంచిదని నిర్ణయించుకున్నట్టు రేణు చెప్పారు. ఈ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. నిజంగా వ్యక్తిగత సమస్యలే కారణమా? లేక ఆ అవకాశాన్ని చేజార్చిన మరో నేపథ్యం ఉందా? అనే చర్చ నడుస్తోంది. మహేష్ బాబు సినిమాలో రేణు దేశాయ్ కనిపించలేకపోవడం అభిమానులను నిరాశపరిచినా, ఆమె సెకండ్ ఇన్నింగ్స్‌పై మాత్రం అంచనాలు పెరుగుతున్నాయి. టైగర్ నాగేశ్వరరావు తర్వాత తాజాగా బ్యాడ్ గర్ల్స్ సినిమాలో కీలక పాత్రలో నటించి మరోసారి తన నటనతో ఆకట్టుకున్నారు.



# దుల్కర్ హీరోయిన్ సాత్విక గ్లింప్స్ విడుదల

దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాధినేని తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఆకాశంలో ఒక తార' . ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌ను పరిచయం చేశారు. సాత్విక వీరవల్లి ఇందులో కథానాయికగా నటించనున్నట్లు తెలుపుతూ గ్లింప్స్ విడుదల చేశారు. కనీస వసతులు కూడా లేని పల్లెటూరిలో పుట్టిన అమ్మాయి తన కలలను ఎలా సాధించుకుంది అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందనున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. వేసవి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.




# అందరినీ ప్రేమించే తత్వం భారత్ సొంతం



ఎఆర్ రహమాన్ వ్యాఖ్యలను విభేదించిన తస్లీమా నస్రీన్

తాను ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయని, మారిన అధికార సమీకరణాలు కూడా అందుకు ఓ కారణం కావొచ్చని ఆస్కార్ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఆ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ చేసిన వ్యాఖ్యలను బాలీవుడ్ ప్రముఖులతో సహా అందరూ ఖండిస్తున్నారు. తాజాగా సంచలన రచయిత తస్లీమా నస్రీన్ కూడా స్పందించారు. ఆమె తన ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్టు చేశారు.ఏఆర్ రెహ్మాన్ మనోవేదనను ఆమె తప్పుపట్టారు. రెహ్మాన్ ముస్లిం వ్యక్తే అని, భారత్‌లో ఆయన ఓ ఫేమస్ వ్యక్తి అని, ఇతర ఆర్టిస్టులకన్నా ఆయన సంపాదన ఎక్కువే అని, బహుశా సంపన్న సంగీత దర్శకుడు అయి ఉంటారని, కానీ ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు రావడం లేదని రెహ్మాన్ ఫిర్యాదు చేస్తున్నారని ఆమె చెప్పారు. బాలీవుడ్‌లో షారూక్ బాద్‌షా అని, సల్మాన్, ఆమిర్, జావిద్ అక్తర్, షబానా అజ్మీ అందరూ సూపర్ స్టార్లే అని ఆమె తెలిపారు. సంపన్నులు, ఫేమస్ వ్యక్తులకు ఎక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఉండవని, ప్రాంతం ఏదైనా, కులం ఏదైనా, వర్గం ఏదైనా సమస్య ఉండదని తస్లీమా అన్నారు. కానీ నాలాంటి పేదలకు సమస్యలు ఉంటాయన్నారు.తాను హేతువాదినని, ఎక్కడకు వెళ్లినా సమస్యలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. కానీ ఏఆర్ రెహ్మాన్‌ను హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, క్రైస్తవులు, హేతువాదులు విశ్వసిస్తారని, ఆయన మీద జాలిపడే సందర్భం కాదు అన్నట్లు తస్లీమా నస్రీన్ అన్నారు.



# వరుణ్‌తేజ్ మూవీ కొరియన్ కనకరాజు

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' పై అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ కామెడీ-ఫాంటసీ ఎంటర్‌టైనర్ నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా పై క్రేజ్‌ను మరింత పెంచింది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేయగా, అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ తొలిసారిగా హారర్ ఫాంటసీ జానర్‌లో అడుగుపెడుతున్నారు. గ్లింప్స్‌లో ఆయన మాస్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశాల్లోని ఒక పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సన్నివేశంలో, కమెడియన్ సత్యను పోలీసులు కొడుతుండటం, ఆ సమయంలో కామెడీ ట్రాక్ నడుస్తూనే హీరో స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు హుషారును కలిగిస్తోంది. 'వీడు మన కనకరాజు కాదమ్మో' అంటూ సత్య చెప్పే డైలాగ్‌కు, 'నేను తిరిగొచ్చేశా' అంటూ వరుణ్ తేజ్ కొరియన్ భాషలో ఇచ్చే కౌంటర్ ప్రత్యేకంగా హైలైట్ అవుతోంది. ఈ సన్నివేశం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటి తులసి, కమెడియన్ సత్య కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమాను భారీ స్థాయిలో సంయుక్తంగా నిర్మిస్తున్నారు. లెజెండరీ కంపోజర్ తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. వరుణ్ తేజ్ ? తమన్ కాంబోలో గతంలో వచ్చిన 'తొలిప్రేమ' సినిమా మ్యూజికల్‌గా పెద్ద హిట్ కావడంతో, ఈ సినిమాపై కూడా మ్యూజిక్ పరంగా భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న ఈ సినిమాను సమ్మర్ సీజన్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. గత కొంతకాలంగా వరుణ్ తేజ్‌కు సరైన కమర్షియల్ హిట్ పడకపోవడంతో, 'కొరియన్ కనకరాజు'తో ఆయన బలమైన కమ్‌బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. హారర్, కామెడీ, ఫాంటసీ అంశాలను మేళవిస్తూ రూపొందుతున్న ఈ సినిమా, వరుణ్ తేజ్ కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందేమో అన్న అంచనాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి.

# మన శంకరవరప్రసాద్ దూకుడు

292 కోట్ల గ్రాస్ కలెక్షన్లతో రికార్డు
మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ 'మన శంకర వరప్రసాద్ గారు' బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగిస్తోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ప్రధానంగా ఆకట్టుకునేలా రూపొందిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచే హౌస్‌ఫుల్ షోలను నమోదు చేస్తూ, అద్భుతమైన వసూళ్లతో ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా మొదటి వారం పూర్తయ్యే సరికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.292 కోట్ల గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ఇదే జోరు కొనసాగితే, అతి త్వరలోనే రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఈ చిత్రం అడుగుపెట్టడం ఖాయమని అంటున్నారు. ఈ స్థాయి వసూళ్లతో 2026 సంవత్సరానికి టాలీవుడ్‌కు అదిరిపోయే ఆరంభం లభించినట్టైంది. సంక్రాంతి బరిలో విడుదలైన ఇతర చిత్రాలతో పోలిస్తే, 'మన శంకర వరప్రసాద్ గారు' స్పష్టమైన ఆధిక్యంతో ముందంజలో నిలిచింది. బలమైన కథనం, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టైమింగ్, చిరంజీవి వింటేజ్ స్టైల్ నటన సినిమాకు ప్రధాన బలంగా మారాయి. పైగా రాబోయే వారం రోజుల పాటు పెద్దగా పోటీ లేకపోవడంతో, వసూళ్లు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో చిరంజీవి పాత్ర ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోగా, నయనతార కథానాయికగా తనదైన ఆకర్షణతో కీలక పాత్ర పోషించింది. కుటుంబ ప్రేక్షకులు థియేటర్లకు పెద్ద ఎత్తున రావడంతో పాటు, అన్ని వయసుల ప్రేక్షకులకు నచ్చే అంశాలు సినిమాలో పుష్కలంగా ఉన్నాయి. కామెడీ, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్‌ను సమతూకంగా మేళవించిన విధానం సినిమాకు ప్లస్ అయింది. సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా, వాణిజ్యపరంగా నిర్మాతలకు భారీ లాభాలను అందిస్తోంది. కలెక్షన్ల జోరు కొనసాగుతుండటంతో, మేకర్స్ ఇంకా బలమైన ప్రమోషన్లను ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాబోయే రోజుల్లో సినిమా మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, మెగాస్టార్ చిరంజీవి ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్‌గా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలిచింది. బాక్సాఫీస్ వద్ద కొనసాగుతున్న ఈ ప్రభంజనం, ఈ ఏడాది టాలీవుడ్‌కు గో÷-డలెన్ స్టార్ట్‌గా మారిందని చెప్పొచ్చు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.